నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 04, ఏప్రిల్ 2026 | 16 పేజీలు



# రా రైస్.. ఇవ్వలేం



**బాయిల్డ్ మాత్రమే ఇస్తామంటూ మిల్లర్ల పట్టు**

**యాసంగి ధాన్యం సేకరణపై తర్జనభర్జనలు**

**జిల్లాలో 3.14 లక్షల ఎకరాల్లో యాసంగి వరి సాగు**

**ధాన్యం సేకరణ 6.92 లక్షల మెట్రిక్ టన్నులు వస్తుందని అధికారుల అంచనాలు**

**క్షేత్రస్థాయిలో ప్రారంభం గాని ధాన్యం కొనుగోలు కేంద్రాలు**

**రైతుల భవితవ్యంపై తీవ్ర అనిశ్చితి**

యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లాలో యాసంగి ధాన్యం సేకరణ వ్యవస్థ రోజురోజుకీ సంక్షోభంలోకి జారుతోంది. రా రైస్ సరఫరాను పూర్తిగా తిరస్కరిస్తూ మిల్లర్లు బాయిల్డ్ మాత్రమే ఇస్తాం" అంటూ గట్టిగా నిలబడటంతో కొను గోలు ప్రక్రియలో తీవ్రమైన అంతరాయం ఏర్పడింది. ఈ పరిణామం రైతుల్లో తీవ్ర ఆందోళనను రేకెత్తిస్తుండగా, అధికార యం త్రాంగం పరిస్థితిని అదుపులోకి తీసుకురా వడంలో ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ యాసంగి సీజన్‌లో జిల్లాలో 3.14 లక్షల ఎకరాల్లో వరి సాగు జరగగా, సుమారు 6.92 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవు తుందని అంచనా. ఇప్పటికే పలు మండలా ల్లో కోతలు వేగంగా పూర్తవుతుండగా, ధాన్యం పెద్ద ఎత్తున మార్కెట్‌కు చేరుతోంది. అయితే కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయిలో ప్రారంభం కాకపోవడంతో రైతులు తమ ధాన్యాన్ని ఎక్కడ విక్రయించాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. మిల్లర్ల వైఖరి ఈ సంక్షోభానికి ప్రధాన కారణంగా మారింది.



యాసంగి ధాన్యంలో తేమ శాతం ఎక్కువగా ఉండటం వల్ల రా రైస్‌గా మార్చితే నాణ్యత తగ్గుతుందని, అవుట్‌టర్న్ తక్కువగా రావడంతో నష్టాలు వస్తాయని మిల్లర్లు వాదిస్తున్నారు. మిల్లింగ్ ఖర్చులు పెరగడం, నిల్వ సమస్యలు, మార్కెట్‌లో డిమాండ్ తక్కువగా ఉండటం వంటి అంశాలను కూడా వారు ప్రస్తావిస్తున్నారు. దీంతో బాయిల్డ్ రైస్ తయారీకే పరిమితం అవుతామని స్పష్టం చేస్తున్నారు.ప్రభుత్వం మాత్రం రేషన్ పంపిణీ అవసరాలు, కేంద్రానికి ఇవ్వాల్సిన బియ్యం

2 లో..






2 లో..

## డిగ్రీ కళాశాలలో .. ఎఫ్ఆర్ఎస్

**ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి ఎఫ్ఆర్ఎస్**

**ఇక హాజరు పట్టికతో పనిలేదు**

**తరగతులకు డుమ్మా కొట్టే వీలు లేదు**

**ప్రత్యేక యాప్ ప్రవేశపెట్టిన విద్యాశాఖ**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : ప్రభుత్వ విద్యాసంస్థల్లో హాజరు శాతాన్ని పెంచేందుకు, విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యేలా విద్యాశాఖ వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుట్టి అమలు చేస్తుంది. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో, జూనియర్ కాలేజీల్లో, గురుకులాల్లో ఎఫ్ ఆర్ ఎస్ అమలు చేస్తున్నారు. విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులకు కూడా ఎఫ్ ఆర్ ఎస్ వర్తించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ఉపాధ్యాయులు కూడా సకాలంలో పాఠశాలలకు, కళాశాలలకు హాజరయ్యేలా ఎఫ్ఆర్ఎస్ తోడ్పడుతుంది. విద్యాసంస్థల్లోకి చేరుకోగానే ఉపాధ్యాయులు వెంటనే యాప్ ద్వారా ఎఫ్ఆర్ఎస్ నమోదు చేసుకుంటున్నారు. ఆ తర్వాత విద్యార్థుల ఎఫ్ఆర్ఎస్ కూడా నమోదు చేస్తున్నారు.

ఈ నేపథ్యంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో కూడా(ఫేషియల్ రికగ్నేషన్ సిస్టం) ఎఫ్ ఆర్ ఎస్ విధానాన్ని ఏప్రిల్ ఒకటి నుంచి అమలు చేస్తున్నారు. విద్యార్థులతో పాటు లెక్చరర్లు కూడా ఎఫ్ ఆర్ ఎస్ విధానాన్ని పాటించాలని ఉన్నత విద్యాశాఖ ఆదేశాలు జారీ చేయడంతో అమలు చేసే దిశగా చర్యలు కొనసాగు తున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలో



## ప్రపంచమంతటా.. శాంతి సమకూరాలి

**సర్వ మానవాళి రక్షణ కోసం సిలువ మోసిన ఏసుప్రభువు**

**ఘనంగా గుడ్ ఫ్రైడే**

**ఆకట్టుకున్న ఏసుక్రీస్తు సిలువ వేసే సన్నివేశం**

ప్రజలందరిలో వసుధైక కుటుంబం అనే భావన వెల్లి విరియాలని ప్రపంచమంతటా శాంతి నెలకొనాలని క్రైస్తవ పెద్దలు తెలియజేశారు. గుడ్ ఫ్రైడే పురస్కరించుకొని శుక్రవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సిల్తువ యాత్రలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవ పెద్దలు మాట్లాడుతూ సర్వ మానవాళిని పాపాల నుంచి రక్షించడానికి ఏసుప్రభు సిలువ మోసారని కఠినమైన శ్రమలను అనుభవించారని తెలిపారు. దైవ కుమారుడైనప్పటికీ క్రీస్తు ప్రభువు ఎన్నో కష్టాలతో బాధింపబడి జనుల రక్షణ కోసం ప్రాణాలర్పించి , క్షమాపణ పంచి త్యాగము చేసిన వ్యక్తి ఏసుప్రభు అని తెలిపారు. బడుగు బలహీన కుటుంబాలకు వెలుగులు నింపి అందరికీ పరలోక దీవెనలు పంచిన దైవ కుమారుడు లోక రక్షకుడు అని తెలియజేశారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్లు వర్తింప చేయాలని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు పెద్ద మనసుతో తమ తీర్పును పునః సమీక్షించుకోవాలని కోరారు.

# రా రైస్ ఇవ్వలేం..

మొదటి పేజీ తరువాయి..

కోటాలను దృష్టిలో ఉంచుకుని రా రైస్ సరఫరాపై ఒత్తిడి తెస్తోంది. ఈ నేపథ్యంలో మిల్లర్లు - అధికారులు మధ్య విభేదాలు మరింత ముదురుతున్నాయి. ఈ ప్రతిష్టంభన కారణంగా ధాన్యం సేకరణ ప్రక్రియ ముందుకు సాగడంలో తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నాయి.

**తొలగని ప్రతిష్టంభనా..**

క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు రోజురోజుకీ పెరుగుతున్నాయి. కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభమవడం వల్ల రైతులు తమ ధాన్యాన్ని ఇళ్ల వద్ద, పొలాల దగ్గర, రహదారుల పక్కన నిల్వ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎండలో నిల్వ చేయడం వల్ల తేమ శాతం మార్పులు, గింజలు పగలడం వంటి సమస్యలు తలెత్తి నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉంది. కొనుగోలు ఆలస్యం రైతులపై ఆర్థిక ఒత్తిడిని మరింత పెంచుతోంది. ఇప్పటికే అప్పులు తీసుకుని సాగు చేసిన రైతులు ధాన్యం అమ్మకాలు ఆలస్యం కావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్త పంటకు పెట్టుబడులు సమకూర్చుకోవడం కూడా కష్టంగా మారుతోంది. దీంతో కొందరు రైతులు దళారుల చేతిలో తక్కువ ధరలకు ధాన్యం అమ్మే పరిస్థితులు కనిపిస్తున్నాయి. మార్కెట్ పరిస్థితులు కూడా రైతులకు అనుకూలంగా లేవు. ధాన్యం పెద్ద ఎత్తున మార్కెట్‌కు రావడం వల్ల ధరలు పడిపోవచ్చనే భయం నెలకొంది. ప్రభుత్వం కొనుగోలు ఆలస్యం చేస్తే ధరలు మరింత క్షీణించే అవకాశాలు ఉన్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక గోదాముల కొరత సమస్య సేకరణపై మరింత ప్రభావం చూపుతోంది. గత సీజన్ బియ్యం నిల్వలు ఇంకా పూర్తిగా ఖాళీ కాకపోవడంతో కొత్తగా సేకరించే ధాన్యాన్ని నిల్వ చేయడానికి సరిపడా స్థలం లేకపోవడం కొనుగోలు ప్రక్రియను మందగింపజేస్తోంది.

**సమస్యను చక్క దిద్దే పనిలో నిమగ్నమైన అధికారులు....**

జిల్లా అధికార యంత్రాంగం పరిస్థితిని చక్కదిద్దేందుకు చర్యలు చేపడుతున్నట్లు సమాచారం. మిల్లర్లతో అత్యవసర చర్చలు నిర్వహించి రా రైస్ సరఫరాపై రాజీకి రావాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి ధాన్యం సేకరణను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. అయితే మిల్లర్లు తమ వైఖరిని మార్చకపోతే ఈ సంక్షోభం మరింత తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉంది. యాసంగి సీజన్‌లో భారీగా ఉత్పత్తి అయిన ధాన్యం సకాలంలో కొనుగోలు కాకపోతే జిల్లాలో వేలాది మంది రైతులు తీవ్ర నష్టాలు చవిచూడాల్సి వస్తుందని వ్యవసాయ వర్గాలు హెచ్చరిస్తున్నాయి. రైతుల చెమటతో పండించిన పంటకు సరైన ధర దక్కేలా తక్షణమే స్పష్టమైన విధానంతో ముందుకు రావాలని, కొనుగోలు వ్యవస్థను పారదర్శకంగా నిర్వహించాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. లేదంటే యాసంగి ధాన్యం సేకరణ సంక్షోభం జిల్లాలో మరింత పెద్ద సమస్యగా మారే ప్రమాదం ఉందని స్పష్టంగా కనిపిస్తోంది.

# డిగ్రీ కళాశాలలో ఎఫ్ఆర్ఎస్

మొదటి పేజీ తరువాయి..

డిగ్రీ కళాశాలల్లో బయోమెట్రిక్ స్థానంలో ముఖ గుర్తింపు విధానాన్ని ప్రవేశపెట్టారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 11 ప్రభుత్వ 2 ఎయిడెడ్ డిగ్రీ కాలేజీల్లో విద్యార్థులకు, లెక్చరర్లకు, అధ్యాపకేతర సిబ్బంది ఎఫ్ ఆర్ ఎస్ విధానాన్ని పాటించాల్సిందిగా విద్యాశాఖ ఉన్నత అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో అమలు చేస్తున్నారు. పైలెట్ ప్రాజెక్టుగా మార్చి 15 నుంచి కొన్ని కాలేజీల్లో ఎఫ్ ఆర్ ఎస్ అమలు చేస్తున్నారు. అనుకూలమైన పరిస్థితులు ఉండడంతో డిగ్రీ కాలేజీల్లో ప్రవేశపెట్టారు. ఇంతకుముందు డిగ్రీ కాలేజీల్లో లెక్చరర్లకు బయోమెట్రిక్ విధానం అమలు చేశారు. సాంకేతిక సమస్యలు ఉత్పన్నం కావడంతో ఉన్నత విద్యాశాఖ స్మార్ట్ ఫోన్ ఉపయోగించి హాజరు నమోదు చేసేందుకు ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ప్రవేశపెట్టింది. రెఈంట్ ఏఐ సొల్యూషన్స్ సంస్థ రూపొందించిన ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా ఈ విధానం కొనసాగిస్తున్నారు. అధ్యాపకులు తమ స్మార్ట్ ఫోన్ ద్వారా తరగతి గదిలో విద్యార్థుల ఎఫ్ఆర్ఎస్ వెంటనే నమోదు చేయవచ్చు. విద్యార్థులు లెక్చరర్లు ఈ యాప్ లో తమ పేర్లు ముఖాన్ని నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత ప్రతిరోజు ప్రతి పీరియడ్లో హాజరు నమోదు చేయాల్సి ఉంటుంది. కళాశాలల లొకేషన్లలో మాత్రమే ఈ యాప్ పనిచేస్తుంది. ఈ హాజరు నేరుగా ఉన్నత విద్యాశాఖ సర్వర్లో నమోదవుతుంది. దీని ప్రకారం విద్యార్థుల హాజరు శాతం తెలిసిపోతుంది. ఎఫ్ ఆర్ ఎస్ తో ఇక హాజరు పట్టికలతో పని లేకుండా పోయింది. కాగా 202526 విద్యా సంవత్సరంలో డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులు రెండవ సెమిస్టర్ లో రెండవ సంవత్సరం విద్యార్థులు నాలుగో సెమిస్టర్ లో ఉండగా వీరికి యాప్ ను ఉపయోగించి హాజరు నమోదు చేస్తున్నారు. 75!! హాజరు ఉన్న విద్యార్థులకు మాత్రమే ఉపకార వేతనాలను చెల్లించనున్నారు. అంతకు తక్కువగా హాజరు శాతం ఉంటే ఉపకార వేతనాలను నిలిపివేస్తారు. అంతేకాకుండా ఫీజు రియంబర్స్మెంట్, ఉపకార వేతనాలు నిధులు దుర్వినియోగం కాకుండా నియంత్రించవచ్చని అధికారులు భావిస్తున్నారు. ప్రైవేటు కళాశాలకు దీటుగా ప్రభుత్వ కళాశాలల్లో హాజరు శాతాన్ని పెంచాలంటే ఎఫ్ ఆర్ ఎస్ విధానం సరైనదిగా భావిస్తున్నారు. పాఠశాలల్లో, జూనియర్ కాలేజీల్లో ఈ విధానం విజయవంతం కావడంతో డిగ్రీ కాలేజీల్లో కూడా విజయవంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో విద్యార్థుల హాజరు శాతం మరింత పెరగనుంది. హాజరు శాతం 75 శాతం ఉండాలని నిర్ణయించిన నేపథ్యంలో తప్పనిసరిగా విద్యార్థులు తరగతులకు హాజరు కాక తప్పదు. లేనిపక్షంలో ఫీజు రియంబర్స్మెంట్, ఉపకార వేతనాలను పొందే అవకాశాన్ని కోల్పోతారు. ప్రైవేటు కాలేజీల్లో ఎఫ్ ఆర్ ఎస్ అమలు చేయకపోవడంపై ప్రభుత్వ కళాశాలల లెక్చరర్లు, అసోసియేషన్ నాయకులు పెదవి విరుస్తున్నారు. ప్రైవేటు కాలేజీల్లో కూడా ఎఫ్ ఆర్ ఎస్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఎఫ్ ఆర్ ఎస్ విధానం ప్రభుత్వ డిగ్రీ కళాశాలల బలోపేతానికి విద్యార్థుల హాజరు శాతాన్ని పెంపొందించేందుకు ఎంతగానో తోడ్పడనుంది. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో చేరే విద్యార్థుల సంఖ్య తగ్గుతున్న నేపథ్యంలో విద్యార్థుల ఇష్టానికి అనుగుణంగా కొత్త కొత్త కోర్సులను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. ఉపాధి అవకాశాలు కల్పించే కోర్సులను కూడా డిగ్రీ కాలేజీల్లో ప్రవేశపెట్టారు. సైబర్ క్రైమ్ కు సంబంధించి కోర్సులను కూడా అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. రెగ్యులర్ కోర్సులతోపాటు ఉపాధి అవకాశాలకు సంబంధించి కోర్సులను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న నేపద్యంలో తరగతులకు విద్యార్థులు హాజరయ్యేలా ఎఫ్ఆర్ఎస్ విధానం ప్రవేశపెట్టడం విద్యార్థులకు ప్రయోజనాన్ని కల్పిస్తుంది. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో చదివే విద్యార్థులు రెగ్యులర్గా తరగతులకు హాజరైనప్పుడే పాఠాలను విని పరీక్షలను కూడా మంచిగా రాసే అవకాశం ఉంటుంది. ప్రత్యేక తరగతులు నిర్వహించని నేపథ్యంలో క్రమం తప్పకుండా తరగతులకు హాజరవుతే విద్యార్థులకు ఫలితం కలుగుతుంది. ఎఫ్ ఆర్ ఎస్ విధానం మంచి ఫలితాలను ఇస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు అభిప్రాయపడుతున్నారు.

# జనగణన పనులు సమగ్రంగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త**

జిల్లాలో జాతీయ జనగణన కార్యక్రమాన్ని సమగ్రంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. జనగణన ప్రక్రియలో ప్రతి ఇంటిని కవర్ చేస్తూ, ఎలాంటి లోపాలు లేకుండా ఖచ్చితమైన డేటా సేకరణ జరగాలని ఆయన అన్నారు. జాతీయ జనగణన కార్యక్రమం భాగంగా ఏప్రిల్ 1 నుండి 3 వరకు జిల్లా ఐడీఓసీ కార్యాలయంలో ఫీల్డ్ ట్రైనర్స్ కు మూడు రోజులపాటు శిక్షణా తరగతులు నిర్వహించబడినట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించబడగా, ఫీల్డ్ స్థాయిలో పని చేసే సిబ్బందికి అవసరమైన అన్ని అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో మాస్టర్ ట్రైనర్స్ గా ఎన్. శివరామకృష్ణ, డాక్టర్ పి. సుస్మిత రజిని పాల్గొని, మొత్తం 34 మంది ఫీల్డ్ ట్రైనీస్‌కు జనగణన నిర్వహణ విధానం, హౌస్ సెన్సెస్, డేటా సేకరణలో పాటించాల్సిన జాగ్రత్తలు, డిజిటల్ పద్ధతుల వినియోగం తదితర అంశాలపై విపులంగా శిక్షణ అందించారు. శిక్షణలో భాగంగా మూడవ రోజు పాలకోయ తండా ప్రాంతంలో ప్రాక్టికల్ డెమో నిర్వహించారు. ఫీల్డ్ ట్రైనీస్‌ను అవుట్ ఫీల్డ్‌కు తీసుకెళ్లి, ఇంటింటికి వెళ్లి సమాచారం సేకరించే విధానాన్ని ప్రదర్శిం చారు. ఈ సందర్భం గా మొదటి ఇంటిలో హౌస్ సెన్సెస్ కార్యక్రమాన్ని కలెక్టర్ అంకిత్ సమక్షంలో నిర్వహించారు.

ఈ డెమో ద్వారా ఫీల్డ్ ట్రైనీస్‌కు ప్రత్యక్ష అనుభవం లభిం చింది. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జన గణన లో సేకరించే సమా చారం ప్రభుత్వ విధా నాల రూప కల్పనకు ఎంతో కీలకమని అన్నారు . అందువల్ల ప్రతి వివరాన్ని శ్రద్ధగా నమోదు చేయాలని, ఎటువంటి నిరక్ష ్యం లేకుండా బాధ్యతతో విధులు నిర్వ ర్తించాలని సూచి ంచారు. ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ, వారికి అవసరమైన సమాచారం అందిస్తూ డేటా సేకరణ చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సెన్సెస్ జిల్లా అధికార సిబ్బంది, సి.పి.ఓ. సంజీవరావు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. అనంతరం శిక్షణా కార్యక్రమం కొనసాగింది.



# ప్రజలందరిలో వసుధైక కుటుంబం భావన వెల్లి విరియాలి

## ప్రపంచమంతటా శాంతి సమకూరాలి

## సర్వ మానవాళి రక్షణ కోసం సిలువ మోసిన ఏసుప్రభువు

## దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్లు వర్తింపజేయాలి

## గుడ్ ఫ్రైడే సిలువ యాత్రలో ఖమ్మంలో ఆర్.సి.యం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్

## ఖమ్మంలో ఐదు వేల మందితో ఎనిమిది కిలోమీటర్లు సాగిన సిలువ యాత్ర

## ఆకట్టుకున్న ఏసుక్రీస్తు సిలువ వేసే సన్నివేశం

## బోరున రోదించిన మహిళా విశ్వాసులు

**ఖమ్మం కల్చరల్, ప్రభాతవార్త,ఏప్రిల్ 3,**



ప్రజలందరిలో వసుధైక కుటుంబం అనే భావన వెల్లి విరియాలని ప్రపంచమంతటా శాంతి నెలకొనాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్ సి ఎం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ తెలియజేశారు. గుడ్ ఫ్రైడే పురస్కరించుకొని శుక్రవారం ఖమ్మం నగరంలోని వైరా రోడ్డు లో ఉన్న నార్త్ ప్యారిస్ సెయింట్ ముజ్జకొని చర్చ్ నుంచి ప్రారంభమైన సిలువ యాత్రను బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ మాట్లాడుతూ సర్వ మానవాళిని పాపాల నుంచి రక్షి ంచడానికి ఏసుప్రభు సిలువ మోసారని కఠినమైన శ్రమలను అనుభవించారని తెలిపారు. దైవ కుమారుడైనప్పటికీ క్రీస్తు ప్రభువు ఎన్నో కష్టాలతో బాధింపబడి జనుల రక్షణ కోసం ప్రాణాలర్పించి , క్షమాపణ పంచి త్యాగము చేసిన వ్యక్తి ఏసుప్రభు అని తెలిపారు. బడుగు బలహీన కుటుంబాలకు వెలుగులు నింపి అందరికీ పరలోక దీవెనలు పంచిన దైవ కుమారుడు లోక రక్షకుడు అని తెలియజేశారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్లు వర్తింప చేయాలని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు పెద్ద మనసుతో తమ తీర్పును పునః సమీక్షి ంచుకోవాలని కోరారు. ఖమ్మం వైరా రోడ్ ఆర్ సి ఎం చర్చి నుంచి ప్రత్యేక వాహనంలో సిలువ ధారణ సన్నివేశాలను ప్రదర్శిస్తూ సిలువయాత్ర నిర్వహించారు. 40 రోజులు ఉపవాస దీక్షలో ఉన్న యువకుడు నవీన్ ను ఏసుప్రభు వేషధారణలో సిలువపై ఉంచి భటులు విపరీతంగా కొట్టే సన్నివేశాలను ప్రదర్శించగా మహిళా భక్తులు బోరున రోదించారు. దాదాపు 5000 మంది భక్తులతో ఎనిమిది కిలోమీటర్లు ఆధ్యాత్మిక గేయాలతో, భక్తి ఉపన్యాసాలతో నార్త్ ప్యారిస్ చర్చి నుంచి సిలువయాత్ర వైరా రోడ్డు అంబేద్కర్ సెంటర్ , ఇల్లందు క్రాస్ రోడ్, ఎన్టీఆర్ సర్కిల్, కొత్త బస్టాండ్ రోడ్డు, రాపర్తి నగర్ రోడ్డు, ఓవర్ బ్రిడ్జి మీదగా కరుణగిరి పుణ్యక్షేత్రానికి చేరుకుంది. కరుణగిరి పుణ్యక్షేత్రంలో ప్రత్యేక గుడ్ ఫ్రైడే ప్రార్థనలు ఆధ్యాత్మిక శోభతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మత గురువులు ఫాదర్ సూరేపల్లి ఐజక్, ఫాదర్ విజయ్ కుమార్, ఫాదర్ జి సురేష్, ఫాదర్ జ్ఞానేష్, ఫాదర్ జయరాజు, ఫాదర్ గోవా శౌరయ్య, ఫాదర్ ఏసు రాజు, ఫాదర్ జోసెఫ్, ఫాదర్ రాజు, ఫాదర్ టి ఆంటోనీ, కొమ్ము ప్రసాద్, ముత్తమాల ప్రసాద్,బ్రదర్స్, సిస్టర్స్, పలు ఆర్.సి.యం చర్చిల సంఘస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీలను ఢీకొట్టిన కంటైనర్

## లారీ ప్రమాదంలో ఇద్దరు డ్రైవర్లు మృతి,

## మరొకరికి గాయాలు





**చౌటుప్పల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త** చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు డ్రైవర్లు మరణించగా మరొకరు తీవ్రంగా గాయపడినట్లుగా చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ జి మన్మధ కుమార్ తెలిపారు. ఇన్స్పెక్టర్ కథనం ప్రకారం ఈనెల 2వ తేదీ సాయంత్రం 6 గంటలకు సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరు చుట్టుపక్కల గ్రామాలలోని కొబ్బరి తోటలలో కొబ్బరి బోండాల లోడును 4 అశోక్ లీలాండ్ లారీలలో వేసుకొని హైదరాబాద్ కు వెళ్తుండగా చౌటుప్పల్ మండలంలోని మల్కాపురం గ్రామ సమీపంలో ఉన్న చెరువు వద్దకు చేరుకోగానే ఉదయం 5గంటల ప్రాంతంలో ఏపీ 39 డబ్ల్యూ జె 5348 నెంబర్ గల అశోక్ లీలాండ్ గల బండి టైర్ పంచర్ అవ్వగా రోడ్డు పక్కన ఆపుకొని డ్రైవర్ పళ్ళ నవీన్ కుమార్ (27) టైర్ మారుస్తుండగా మిగతా లారీలను కూడా ముందు రోడ్డు పక్కన ఆపుకొని పార్కింగ్ లైట్లు వేసుకొని టైరు మార్చడానికి సహకరిస్తున్న సమయంలో అదే రూట్లో వస్తున్న లారీ కంటైనర్ నెంబర్ కెఏ 56 7370 గల దాని డ్రైవర్ కర్ణాటక రాష్ట్రంకు చెందిన ప్రకాష్ అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి రోడ్డు ప్రక్కన ఆగివున్న 4 వాహనాలను వెనుక నుండి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఏలూరు జిల్లా కామవరపుకోట మండలంలోని జలపావారిగూడెం గ్రామానికి చెందిన డ్రైవర్ సాధనాల లక్ష్మీనరసింహ తలకు ఇతర శరీర భాగాలకు బలమైన రక్త గాయాలై అక్కడికక్కడే చనిపోయాడు, టైర్ మారుస్తున్న లారీ డ్రైవర్ పల్ల నవీన్ కుమార్ తీవ్రంగా గాయపడగా మరో లారీ డ్రైవర్ రాసపోలి కనకరాజు కుడి కాలికి గాయం అయింది, గాయపడిన వారికి డ్రైవర్లు ఇద్దరినీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పల్లా నవీన్ కుమార్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. పళ్ళ పవన్ కళ్యాణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుగా ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ తెలిపారు.

# మహిళ మెడలోంచి గొలుసు చోరీ

## రెండు గంటల్లో నిందితుల అరెస్ట్

## ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్





**చౌటుప్పల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం గ్రామ సమీపంలో నడుచుకుంటూ వెళుతున్న మహిళ మెడలో నుంచి గొలుసును దొంగలించుకు పోయిన ఇద్దరు నిందితులను రెండు గంటల్లోపు పట్టుకొని అరెస్టు చేసినట్లుగా చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ జి మన్మధకుమార్ తెలిపారు. మల్కాపురం గ్రామ సమీపంలోని డబుల్ బెడ్ రూమ్ ఇంటిలో నివసించే స్థానిక ధర్మకోల్ కంపెనీ ఉద్యోగి సిద్దగొని నర్సమ్మ (48), తన అక్క అలివేలు తో కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీ నుండి పని నిమిత్తం ధర్మకోల్ కంపనికి వెళ్లుతుండగా మార్గ మధ్యలోని ధర్గా వద్దకు వచ్చే సరికి వారి వెనుకాలే వస్తున్న గుర్తు తెలియని ఇద్దరు 20 నుండి 30 సంవత్సరాలు గల మగ వ్యక్తులు ఒక్కసారిగా నరసమ్మ మెడలో ఉన్న రోల్డ్ గోల్డ్ ను బంగారం చైన్ అనుకొని బలవంతంగా, బెదిరించి లాక్కొని అక్కడ నుండి పారిపోయినారు. దొంగతనం జరిగిన విషయంను బాధితురాలు చౌటుప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. యాదాద్రి భువనగిరి ఎస్ పి అక్షాంశ్ యాదవ్ ఆదేశాల ప్రకారం, చౌటుప్పల్ డీసీపీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి సూచనల మేరకు ఇన్స్పెక్టర్ మన్మధకుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ కనకటి యాదగిరి, సిబ్బంది మల్లం సందీప్, ఎం భారద్వాజ్, ఉడుగు సైదులు కలిసి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పట్టణానికి చెందిన నిందితులు ఎండి సాయిద్, బోడ చరణ్ లను రెండు గంటలలోపే స్థానిక శ్రీ ఆందోల్ మైసమ్మ గుడి దగ్గర పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. వారి వద్ద నుండి ఒక వెయ్యి రూపాయల విలువైన రోల్డ్ గోల్డ్ చైన్, నోకియా కీ పాడ్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని నేరస్తులను శుక్రవారం జుడీషియల్ రిమాండ్ కోసం కోర్టుకు తరలించినట్లుగా ఇన్స్పెక్టర్ మన్మధకుమార్ తెలిపారు.

# హామీల అమలు కోసం ప్రభుత్వాన్ని నిలదీయండి

### ఆల్ ఇండియా కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్

**భువనగిరి రూరల్ ఏప్రిల్ 3 ప్రభాతవార్త** ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం ఎమ్మెల్యేలను, మంత్రులను, కాంగ్రెస్ నాయకులను గ్రామ గ్రామాన ప్రజలు, వ్యవసాయ కూలీలు నిలదీయాలని అఖిల భారతీ వ్యవసాయ కార్మిక సంఘం ఆల్ ఇండియా కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్ పిలుపు నిచ్చారు. శుక్రవారం భువనగిరిలోని సుందరయ్య భవనంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజ ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తూ కేరళ రాష్ట్రంలో కాంగ్రెస్ తరపున మోసం చేయడానికి తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా వాస్తవాలను మాట్లాడి చేసిన వాగ్దానాలను అమలు చేయాలని సూచించారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి జహంగీర్ మాట్లాడుతూ జిల్లాలోని రైతులు, రైతు కూలీలు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని అయినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని అన్నారు. హామీల అమలు కోసం ఉద్యమాలు పరిస్థితి తలెత్తిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లల పెంటయ్య, గంగాదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జూకంటి పౌల్, జిల్లా సహాయ కార్యదర్శిలు సిరిపంగి స్వామి, గుంటోజి శ్రీనివాస్ చారి, జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి, బొడ్డు కిషన్, కొండపురం యాదగిరి, మానే సాలయ్య, బొల్లెపల్లి కిషన్, పద్మ, బాలరాజు, ముకుంద, హనుమంతు, లక్ష్మణ్ పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## కాళేశ్వరం జలాలతో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**ఆత్మకూరు ఎం ఏప్రిల్ 2 ప్రభాత వార్త**



కాళేశ్వరం జలాల రాకతో కేసీఆర్ చిత్రపటానికి రాయిపల్లి గ్రామస్తులు పాలాభిషేకం నిర్వహించారు గురువారం నాడు ఆత్మకూర్ ఎం మండలంలో రాయపల్లి గ్రామంలో బిక్కేరు వాగులోకి గోదావరి జలాలు రాకతో బిఆర్ఎస్ గ్రామ శాఖ నాయకులు చేరుకొని హర్షం వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలతో పాలాభిషేకం నిర్వహించారు రాయి పెల్లి ఆత్మకూరు గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పంజాల మల్లేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శి పంజాల వెంకటేష్ గౌడ్, గాజుల సిద్దిరాములు సత్యనారాయణ, పరకాల రాములు, నాగరాజు గజరాజు, అనిల్ వార్డు సభ్యుడు అనసూయ నరసయ్య, టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు జిల్లాల మల్లారెడ్డి ,వడ్డెబోయిన నాగమయ్య మధు మాజీ సర్పంచ్ సుమతి శ్రీనివాస్, గొ గణేష కుమ్మరకుంట్ల పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ హైస్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు.

**సూర్యాపేట, ఏప్రిల్ 3 (ప్రభాత వార్త) :**



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గురువారం రాత్రి నారాయణ హైస్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఎస్పీ ప్రసన్నకుమార్, పట్టణ సీఐ వెంకటయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండే సక్రమమైన మార్గంలో మంచి విద్యను అభ్యసించడం వల్ల ఉన్నతమైన స్థానాలను అధిరోహిస్తారని తెలిపారు. విద్యార్థులకు చిన్నతనం నుంచే నైతిక విలువలు, క్రమశిక్షణ, శ్రద్ధ వంటి లక్షణాలను నేర్పుతూ ఉత్తమ పిల్లలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు మెరిట్ సర్టిఫికేట్ లను అందజేశారు. విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏజీఎం గుత్తికొండ రమేష్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్వేత, అకాడమిక్ ఏడి లు నాగరాజు, వెంకన్న, వైస్ ప్రిన్సిపల్స్ గీత, వైష్ణవి, కోఆర్డినేటర్స్ సభ, మహేశ్వరి, ఏవోలు రహీముద్దీన్, శంకర్, ఉపాధ్యాయులు ఇటుకల సైదులు, రవీందర్, ప్రభాకర్, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:**

పట్టణంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంలో దొడ్డి కొమురయ్య విగ్రహానికి సంఘ అధ్యక్షులు కోరే రమేష్,సంఘ సభ్యులు పూలమాలలు వేసి జయంతి వేడుకలు జరిపారు.అనంతరం ఆయన చేసిన సేవలను తెలంగాణ కోసం పోరాడిన త్యాగాలను గుర్తు చేశారు.ఈకార్యక్రమంలో కురుమ సంఘం పట్టణ అధ్యక్షులు కోరే రమేష్,ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్,గడ్డం మల్లేష్, కోరే జైపాల్,కోట నరసింహులు,కొండే ప్రసాద్, చిన్న గంగారాం,సంఘ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

నాగార్జున సాగర్ వార్త

# భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు

## సిలువ త్యాగాన్ని స్మరించుకున్న క్రైస్తవ సోదరులు

నాగార్జునసాగర్, ప్రభాతవార్త ఏప్రిల్ 03

నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని పరిశుద్ధ లూథరన్ సంఘం ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. లోకరక్షకుడైన యేసుక్రీస్తు మానవాళి పాప విమోచనార్థం సిలువపై ప్రాణత్యాగం చేసిన రోజైన గుడ్ ఫ్రైడేను పురస్కరించుకుని నిర్వహించిన శిలువ ధ్యాన కార్యక్రమం భక్తుల మధ్య ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది. సంఘ కాపరి పి. రమేష్ బాబు నేతృత్వంలో ఈ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం



నుంచే చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు, ఆరాధన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. డాక్టర్ కె. చార్లెస్ వెస్లీ అధ్యక్ష స్థానంలో ఉండి కార్యక్రమాన్ని నడిపించారు, శోభా ప్రభాకర్ ప్రారంభ ప్రార్థనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు ఆలపించిన భక్తి కీర్తనలు అలరించాయి, యేసుప్రభువు సిలువపై పలికిన చివరి ఏడు మాటల ప్రాముఖ్యతను ఈ సందర్భంగా భక్తులకు వివరించారు. ఈ ఏడు మాటలపై జరిగిన ధ్యాన ప్రసంగాలు విశ్వాసులలో ఆధ్యాత్మిక పరిణతిని నింపాయి. పలువురు భక్తులు ఈ సందర్భంగా ప్రత్యేక సందేశాలను అందించారు. యేసుప్రభువు త్యాగాన్ని స్మరిస్తూ, ప్రత్యేక ప్రార్థనలతో హిల్ కాలనీ ప్రాంతం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. కార్యక్రమం విజయవంతం కావడానికి సంఘ సభ్యులు ప్రత్యేక కృషి చేశారు. ఈ కార్యక్రమంలో అడ్మి న్, డి కోటేశ్వరరావు, సంఘ ట్రెజరర్, జీవన్ బాబు, జాకోబ్ రావు సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బడి వేళల్లో ఆర్టీసీ బస్సులు నడపాలి



గుండాల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :

గుండాల మోడల్ స్కూల్‌కు విద్యార్థుల రాకపోకల సమస్యలను దృష్టిలో ఉంచుకుని బడి వేళల్లో ఆర్టీసీ బస్సులు నడపాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరిపడిగ గ్రామంలో సిపిఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో 'ఇంటింటికి సిపిఎం' కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మద్దెపురం రాజు మాట్లాడుతూ ప్రభుత్వం మారి 27 నెలలు గడిచినా గుండాల మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రయాణ సమస్యలు పరిష్కారం కాలేదని విమర్శించారు. గంగాపురం, మరిపడిగ గ్రామాలకు చెందిన సుమారు 50 మంది విద్యార్థులు ప్రతిరోజూ బస్సుల కోసం గుండాల బస్టాండులో సాయంత్రం 7 గంటల వరకు వేచి చూడాల్సిన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచులు పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి యాదగిరిగుట్ట, జనగాం బస్ డిపోల నుంచి గుండాల మోడల్ స్కూల్ వరకు బడి వేళల్లో ప్రత్యేక బస్సులు నడపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అనంతుల అంజయ్య, మండల కమిటీ సభ్యులు యండి ఖలీల్, గ్రామశాఖ కార్యదర్శి అనంతుల పెద్ద రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాగభూషణంచారికి సన్మానం



రాజాపేట, ఏప్రిల్ 3 ప్రభాతవా

రాజపేట వాసి కాసోజు నాగభూషణం చారికి ప్రముఖ గాయని పబ్బోజు శోభారాణి ఘనంగా సత్కరించారు. శ్రీ స్వరాంజలి మ్యూజికల్ ఈవెంట్స్ పై హైదరాబాద్ త్యాగరాయ గానసభ లో శ్రీనివాస్ చారికి పుట్టినరోజు వేడుకలు జరిగిన సందర్భంగా నాగభూషణం చారి కి సత్కారం జరిగింది. ఈ వేడుకలో పలువురు రాజకీయ సినీ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాయని శోభారాణి మాట్లాడుతూ కార్యక్రమం పట్ల చాలా సంతోషంగా ఉందని పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

## చైర్మన్ జన్మదిన వేడుకలు




హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 3:

హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి జన్మదిన వేడుకలను మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ చంద్రారెడ్డి కేక్ కట్ చేశారు. అనంతరం చైర్మన్ చంద్రారెడ్డిని శాలువాలతో పలువురు సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఐఎన్టీయూసీ నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షులు షేక్ అన్వర్ధన్ ఆధ్వర్యంలో చంద్రారెడ్డి గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుకుడాల ఆంజనేయులు, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్, అలుగుల రమణారెడ్డి, కౌన్సిలర్ బొంగరాల యేసురాజు, చెరుపల్లి ముత్యాలు, దేపావత్ ప్రసాద్, చిట్టిపోలు కరుణాసాగర్, మహమ్మద్ మజహర్, నామని సుధాకర్, గడ్డం రమణయ్య, గద్దె నాగరాజు, రావుల వెంకటేశ్వర్లు, సైదులు, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడల పంపిణీ



హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 3:

అనుముల మండలం లోని నాయుడుపాలెం గ్రామంలో శుక్రవారం సాయంత్రం హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి పుట్టినరోజు వేడుకల సందర్భంగా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మందా సైదులు రావు గౌతమ్ సహకారంతో ఉచితంగా పరీక్ష ప్యాడ్స్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ కబడ్డీ క్రీడాకారులు యడవెల్లి రాంబాబు, వార్డు సభ్యులు యడవెల్లి శంకర్, వేమా మల్లికార్జున రావు, అమ్మిశెట్టి శేషగిరి, మల్లెల ధర్మారావు, తెలగంశెట్టి అప్పారావు, నర్సింహారావు, కందుల రమేష్ బాబు, విశ్వేశ్వర రావు, బొల్లగోని వెంకటేశ్వర్లు, చిరంజీవి, శిలార్ సాబ్, ముడావత్ రమేష్, రాంకోటి, నారాయణ రావు, కందుల రాంబాబు, తిరుమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సిరసనగండ్ల రామచంద్రుని దర్శించుకున్న బిఆర్ఎస్ నేత పాశం




గుర్రంపోడు, ఏప్రిల్ 03, ప్రభాతవార్త :

చారగొండ మండల పరిధిలోని చారిత్రక పుణ్యక్షేత్రం సిరసనగండ్ల సీతారామచంద్ర స్వామి జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం జాతర సందర్భంగా ఆలయంలో వెలసిన కోదండ రాముడు, సీతమ్మ తల్లి మరియు లక్ష్మణ స్వామివార్లను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు:ఈ సందర్భంగా పాశం గోపాల్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి, వేద ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం గోపాల్ రెడ్డి మాట్లాడుతూ. స్వామివారి కృపతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాశం అలివేలమ్మ, గోపాల్ రెడ్డి కుమార్తె మంద పుష్పలత, మనవరాలు సాహితీ, బావమరిది శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జాతర పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ చేసిన ఏర్పాట్లను వారు అడిగి తెలుసుకున్నారు. భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులతో సిరసనగండ్ల గిరిధామం భక్తి పారవశ్యంతో మునిగితేలుతోంది.

## ఫిన్లాండ్ దేశ పర్యటనకు ఉపాధ్యాయుని ఎంపిక

పెద్దవూర ఏప్రిల్ 3 ప్రభాతవార్త



ప్రపంచంలోనే అత్యుత్తమైన ఫిన్లాండ్ దేశ విద్యా అధ్యయనానికి పెద్దవూర మండలం ప్రాథమిక పాఠశాల ఏనెమీదిగూడెం ఉపాధ్యాయుడు తూడి వెంకట్ రెడ్డి ని తెలంగాణ విద్యా శాఖ ఎంపిక చేసింది. మన రాష్ట్ర విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టీచర్స్ ఎక్స్‌పోజర్ విజిట్ అండ్ ఎడ్యుకేషనల్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్ పేరుతో రాష్ట్ర స్థాయిలో 28 మంది ప్రతిభావంతులైన ఉపాధ్యాయులను ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలల నుండి ఆయా జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో ఎంపిక చేసి ఫిన్లాండ్ దేశ విద్యా అధ్యయనానికి పంపిస్తున్నారు. ఈ ఉపాధ్యాయ బృందం ఈ నెల 20వ తేదీ నుండి 5రోజుల పాటు ఆ దేశంలో పర్యటించనున్నారు. పాఠశాల మౌలిక వసతుల కల్పన, గుణాత్మక విద్యను అందించడం ద్వారా విద్యార్థులు సాధించిన ప్రగతి, మండల స్థాయినుండి రాష్ట్ర స్థాయి వరకు రిసోర్స్ పర్సన్ గా పనిచేసిన అనుభవం, పాఠ్య పుస్తక, కరదీపిక రూపకల్పనలో పాల్గొన్న అనుభవం, సబ్జెక్టు పై వర్క్ షాపుల్లో పాల్గొన్న అనుభవం, వినూత్న బోధన నైపుణ్యాలు, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిల్లో పొందిన అవార్డులు వంటి అంశాల ఆధారంగా ఈ ఎంపిక చేయడం జరిగింది. అలాగే గత నెల ఫిబ్రవరిలో ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్స్ లో కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున జాతీయ స్థాయి యోగా పోటీలకు ఈ ఉపాధ్యాయుడు ఎన్నిక కావడం ఇతని ప్రతిభకు నిదర్శనం. దీనితోపాటు ఉపాధ్యాయుడు వెంకట్ రెడ్డి వ్యక్తిత్వ వికాస నిపుణుడిగా, లైఫ్ స్కిల్ కోచ్ గా, కెరీర్ గైడ్ గా విద్యార్థులకు తన సేవలను అందిస్తూ దేశ భక్తి, రక్తదానం, హరితహారం మరియు భారత దేశ సంస్కృతీ సంప్రదాయాల గొప్పదనం పై అవగాహన కల్పిస్తూ సామాజిక సేవలో కూడా ముందున్నాడు. ఇతను ఫిన్లాండ్ దేశ విద్యా పర్యటనకు ఎంపిక కావడంపట్ల జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి, పెద్దవూర మండల విద్యాధికారి తరి రాము, ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు మరియు ఉపాధ్యాయులు తమ హర్షం వ్యక్తం చేశారు

# ప్రజా సమస్యల పరిష్కారానికే ఇంటింటికి సిపిఐ

చండూరు,ఏప్రిల్3,ప్రభాతవార్త: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల,ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తూ,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ఆదాని అంబానీ లాంటి కార్పొరేట్ పెట్టుబడిదారులకు దోచి పెడుతున్నారని,బిజెపి ప్రభుత్వంతో దేశానికి పెను ప్రమాదం పొంచి ఉందని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి ఆరోపించారు.శుక్రవారం చండూరులోని సిపిఐ కార్యాలయం మాధగోని నరసింహ భవనంలో జరిగిన మునుగోడు నియోజకవర్గ స్థాయి జిల్లా కౌన్సిల్ సమావేశానికి సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి,సిపిఐ నల్గొండ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్లో అమిత్ షా సిపిఐపై,కమ్యూనిస్టుల పైన చేసినఆరోపణలు సరికావన్నారు. దేశంలో కమ్యూనిస్టులు లేకపోతే గలమెత్తి ప్రశ్నించే శక్తులు కనుమరుగవుతాయని అన్నారు.దేశంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను



ప్రశ్నిస్తున్నందున కమ్యూనిజాన్ని,పోరాటం చేసే వాళ్లను విమర్శిస్తున్నారని అన్నారు. తెలంగాణలోని ప్రజా సమస్యల పరిష్కారానికే రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు.సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తుందని అలాంటి పార్టీకి ప్రజలే వెన్నుదన్నుగా నిలవాలని, వందేళ్ల ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న సిపిఐ కి విరివిగా ఆర్థిక సహాయాన్ని అందించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఏప్రిల్ 1వ తేదీ నుంచి 10వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే ఇంటింటికి సిపిఐ సామూహిక నిధి,విరాళాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు.తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు.నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధికి చేపట్టిన ఎస్ఎల్‌బిసి,డిండి ఎత్తిపోతల పథకంను తక్షణమే పూర్తి చేయవలసిన అవసరం ఉందని అన్నారు.ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఏప్రిల్ ఒకటి నుండి పది వరకు ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు సిపిఐ జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు ఆర్ అంజాచారి,గురిజా రామచంద్రం,బొల్గూరి నరసింహ,తీర్పారి వెంకటేశ్వర్లు,నల్పరాజు రామలింగయ్య,గిరి రామ,మండల పార్టీ కార్యదర్శులు నల్పరాజు సతీష్ కుమార్,చాపల శ్రీను,సుదనబోయిన రమేష్,బుర్ర శేఖర్, రమేష్,తివ్వర్తి రాములు,చలపతి,లాలు,బిక్షం రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# రా రైస్ ఇవ్వలేం..బాయిల్డ్ మాత్రమే ఇస్తామంటూ మిల్లర్ల పట్టు

**యాసంగి ధాన్యం సేకరణ పై తర్జనభర్జనలు**

**జిల్లాలో యాసంగి వరి సాగు 3.14 లక్షల ఎకరాల్లో**

**ధాన్యం సేకరణ 6.92 లక్షల మెట్రిక్ టన్నులు వస్తుందని అధికారుల అంచనాలు**

**క్షేత్రస్థాయిలో ప్రారంభం గాని ధాన్యం కొనుగోలు కేంద్రాలు**

**రైతుల భవితవ్యంపై తీవ్ర అనిశ్చితి**

యాదాద్రి భువనగిరి, బ్యూరో ప్రభాతవార్త

:యాదాద్రి భువనగిరి జిల్లాలో యాసంగి ధాన్యం సేకరణ వ్యవస్థ రోజురోజుకీ సంక్షోభంలోకి జారుతోంది. రా రైస్ సరఫరాను పూర్తిగా తిరస్కరిస్తూ మిల్లర్లు"బాయిల్డ్ మాత్రమే ఇస్తాం" అంటూ గట్టిగా నిలబడటంతో కొనుగోలు ప్రక్రియలో తీవ్రమైన అంతరాయం ఏర్పడింది. ఈ పరిణామం రైతుల్లో తీవ్ర ఆందోళనను రేకెత్తిస్తుండగా, అధికార యంత్రాంగం పరిస్థితిని అదుపులోకి తీసుకురావడంలో ఇబ్బందులు ఎదుర్కొంటోంది.ఈ యాసంగి సీజన్‌లో జిల్లాలో 3.14 లక్షల ఎకరాల్లో వరి సాగు జరగగా, సుమారు 6.92 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని అంచనా. ఇప్పటికే పలు మండలాల్లో కోతలు వేగంగా పూర్తవుతుండగా, ధాన్యం పెద్ద ఎత్తున మార్కెట్‌కు చేరుతోంది. అయితే కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయిలో ప్రారంభం కాకపోవడంతో రైతులు తమ ధాన్యాన్ని ఎక్కడ విక్రయించాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. మిల్లర్ల వైఖరి ఈ సంక్షోభానికి ప్రధాన కారణంగా మారింది. యాసంగి ధాన్యంలో తేమ శాతం ఎక్కువగా ఉండటం వల్ల రా రైస్‌గా మార్చితే నాణ్యత తగ్గుతుందని, అవుట్‌టర్న్ తక్కువగా రావడంతో నష్టాలు వస్తాయని మిల్లర్లు వాదిస్తున్నారు. మిల్లింగ్ ఖర్చులు పెరగడం, నిల్వ సమస్యలు, మార్కెట్‌లో డిమాండ్ తక్కువగా ఉండటం వంటి అంశాలను కూడా వారు ప్రస్తావిస్తున్నారు. దీంతో బాయిల్డ్ రైస్ తయారీకే పరిమితం అవుతామని స్పష్టం చేస్తున్నారు. ప్రభుత్వం మాత్రం రేషన్ పంపిణీ అవసరాలు, కేంద్రానికి ఇవ్వాల్సిన బియ్యం కోటాలను దృష్టిలో ఉంచుకుని రా రైస్ సరఫరాపై ఒత్తిడి తెస్తోంది. ఈ నేపథ్యంలో మిల్లర్లు - అధికారులు మధ్య విభేదాలు మరింత ముదురుతున్నాయి. ఈ ప్రతిష్టంభన కారణంగా ధాన్యం సేకరణ ప్రక్రియ ముందుకు సాగడంలో తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నాయి.తొలగని ప్రతిష్టంభన..క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు రోజురోజుకీ పెరుగుతున్నాయి. కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభమవడం వల్ల రైతులు తమ ధాన్యాన్ని ఇళ్ల వద్ద, పొలాల దగ్గర, రహదారుల పక్కన నిల్వ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎండలో నిల్వ చేయడం వల్ల తేమ శాతం మార్పులు, గింజలు పగలడం వంటి సమస్యలు తలెత్తి నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉంది. కొనుగోలు ఆలస్యం రైతులపై ఆర్థిక ఒత్తిడిని మరింత పెంచుతోంది. ఇప్పటికే అప్పులు తీసుకుని సాగు చేసిన రైతులు ధాన్యం అమ్మకాలు ఆలస్యం కావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్త పంటకు పెట్టుబడులు సమకూర్చుకోవడం కూడా కష్టంగా మారుతోంది. దీంతో కొందరు రైతులు దళారుల చేతిలో తక్కువ ధరలకు ధాన్యం అమ్మే పరిస్థితులు కనిపిస్తున్నాయి. మార్కెట్ పరిస్థితులు కూడా రైతులకు అనుకూలంగా లేవు. ధాన్యం పెద్ద ఎత్తున మార్కెట్‌కు రావడం వల్ల ధరలు పడిపోవచ్చనే భయం నెలకొంది. ప్రభుత్వం కొనుగోలు ఆలస్యం చేస్తే ధరలు మరింత క్షీణించే అవకాశాలు ఉన్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక గోదాముల కొరత సమస్య సేకరణపై మరింత ప్రభావం చూపుతోంది. గత సీజన్ బియ్యం నిల్వలు ఇంకా పూర్తిగా ఖాళీ కాకపోవడంతో కొత్తగా సేకరించే ధాన్యాన్ని నిల్వ చేయడానికి సరిపడా స్థలం లేకపోవడం కొనుగోలు ప్రక్రియను మందగింపజేస్తోంది. సమస్యను చక్క దిద్దే పనిలో నిమగ్నమైన అధికారులు.... జిల్లా అధికార యంత్రాంగం పరిస్థితిని చక్కదిద్దేందుకు చర్యలు చేపడుతున్నట్లు సమాచారం. మిల్లర్లతో అత్యవసర చర్చలు నిర్వహించి రా రైస్ సరఫరాపై రాజీకి రావాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి ధాన్యం సేకరణను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. అయితే మిల్లర్లు తమ వైఖరిని మార్చుకోకపోతే ఈ సంక్షోభం మరింత తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉంది. యాసంగి సీజన్‌లో భారీగా ఉత్పత్తి అయిన ధాన్యం సకాలంలో కొనుగోలు కాకపోతే జిల్లాలో వేలాది మంది రైతులు తీవ్ర నష్టాలు చవిచూడాల్సి వస్తుందని వ్యవసాయ వర్గాలు హెచ్చరిస్తున్నాయి. రైతుల చెమటతో పండించిన పంటకు సరైన ధర దక్కేలా తక్షణమే స్పష్టమైన విధానంతో ముందుకు రావాలని, కొనుగోలు వ్యవస్థను పారదర్శకంగా నిర్వహించాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. లేదంటే యాసంగి ధాన్యం సేకరణ సంక్షోభం జిల్లాలో మరింత పెద్ద సమస్యగా మారే ప్రమాదం ఉందని స్పష్టంగా కనిపిస్తోంది.

## స్నేహితుడి కుటుంబానికి అండగా....

కొండమల్లేపల్లి,ఏప్రిల్3,ప్రభాతవార్త: గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన ఎస్.కే.చాంద్ పాషా ఫిబ్రవరి నెల 24 తేదీన గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.మృతునికి భార్య,చిన్నపిల్లలు ఉన్నారు.వారిదిపేద కుటుంబం కావడంతో స్నేహితుడి కుటుంబం వీధి బారిన పడకుండా తనతో కలిసి పదవ తరగతివరకు చదువుకున్న కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2008-09 బ్యాచ్ స్నేహితులు తమ వంతు సహాయంగా స్నేహితుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చారు.స్నేహితులందరూ కలిసి 35వేల రూపాయలను జమ చేసుకొని శుక్రవారం గుమ్మడవెల్లి గ్రామంలో స్నేహితుడి



నివాసంలో అతని భార్య రెహానాకు నగదును అందజేసి పెద్ద మనసు చాటుకున్నారు.చాంద్ పాషా మృతి చెందడం బాధాకరమని వారి కుటుంబానికి ఏ ఆపద వచ్చినా మున్ముందు వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.నగదును అందజేసిన వారిలో స్నేహితులు బోడ మహేష్, వంగ మల్లేష్,జక్కల శంకర్,కొండమీది రామాంజనేయులు,షేక్ అక్బర్ తదితరులున్నారు.





## ప్రజలకు సేవ చేయడమే ధ్యేయం

చండూరు,ఏప్రిల్3,ప్రభాతవార్త:



చండూరు మండలంలో గల కొండాపురం గ్రామ సర్పంచ్ గిరి కరుణాకర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన గ్రామ జాతరకు చెందిన ఫ్లెక్సీలను గుర్తు తెలియని కొందరు వ్యక్తులు చింపి వేసినట్లు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.తనని రాజకీయంగా ఎదుర్కోలేకనే తనకు సంబంధించిన ఫ్లెక్సీలను చింపి వేసినట్లు సర్పంచ్ గిరి కరుణాకర్ గౌడ్ తెలిపారు.ప్రజలకు ఇష్టానుసారంగా పని చేస్తూ,తనను గెలిపించిన గ్రామ ప్రజలకు సేవ చేయడమే తన ధ్యేయం అని సందర్భంగా తెలిపారు.మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నాయకత్వంలో గ్రామంలో అతి త్వరలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ దినోత్సవం

కొండమల్లేపల్లి,ఏప్రిల్3,ప్రభాతవార్త:



పట్టణంలో గల స్థానిక సంస్కృతి పాఠశాలలో శుక్రవారం నాడు ఘనంగా గ్రాడ్యుయేషన్ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. విద్యార్థిని,విద్యార్థులు తమ విద్యను పూర్తి చేసిన సందర్భంగా విద్యార్థులకు డైరెక్టర్ కట్టా వెంకటరెడ్డి,కరస్పాండెంట్ కట్టా శిరీష, ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ రెడ్డి విద్యార్థులకు డిగ్రీలను,ప్రశంసా పత్రాలను అందజేస్తూ అభినందనలను తెలియజేశారు.ఈ సందర్భంగా సంస్కృతి పాఠశాల డైరెక్టర్ కట్ట వెంకటరెడ్డి,ప్రధానోపాధ్యాయులు సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సంస్కృతి పాఠశాల ఎల్లప్పుడూ ముందు ఉంటుందని తెలియజేశారు.

## గ్రామ ప్రజల ఆరోగ్యమే మా ప్రాధాన్యత

కొండమల్లేపల్లి,ఏప్రిల్3,ప్రభాతవార్త:



కొండమల్లేపల్లి మండలంలోని గుర్రపుతండా గ్రామ కార్యాలయ ప్రాంగణంలో సర్పంచ్ రామావత్ సేవ నాయక్ ఆధ్వర్యంలో జైరామ్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంప్ విజయవంతంగా ముగిసింది.కొండమల్లేపల్లి జైరామ్ హాస్పిటల్ డాక్టర్ వి.భరత్ సింగ్ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో సుమారు వంద మంది గ్రామస్తులు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.గ్రామస్తులకు షుగర్ టెస్ట్, బీపీ చెకప్ చేసిన అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ సేవ నాయక్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్యం చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశామని,ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపట్ల అవగాహన కలిగి ఉండాలని,ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆరోగ్యమే మహాభాగ్యమని,ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే మా సంకల్పంఅని డాక్టర్ వి.భరత్‌సింగ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ శిబిరంలో గ్రామ పంచాయతీ సభ్యులు, ఆశా వర్కర్లు,వైద్య సిబ్బంది,గ్రామ ప్రముఖులు,తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు

### గ్రామసభ దరఖాస్తులపై తక్షణ స్పందన

**నార్కెట్పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 03** గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించినటువంటి 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో ఏర్పాటుచేసిన గ్రామసభలకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. వీటి ద్వారా ప్రజలు తమ సమస్యలను పాలకవర్గ సభ్యుల ముందుకి తీసుకురావడం జరిగింది. నల్లగొండ జిల్లా నార్కెట్పల్లి మండలం చెరువుగట్టు గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో గ్రామంలోని పలు వార్డుల్లో నెలకొన్న సమస్యలను ప్రజలు సర్పంచ్ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా సమస్యలపై వెంటనే స్పందించిన గ్రామ సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, శుక్రవారం ఉదయం స్వయంగా పలు వార్డులను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.స్థానిక ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని, పారిశుద్ధకార్మికులతో పాటు జేసీబీ సహాయంతో పారిశుధ్య పనులు, మురుగు తొలగింపు వంటి కార్యక్రమాలను వేగంగా చేపట్టారు.



గ్రామ పరిశుభ్రత మరియు మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పనులను పూర్తి చేయించారు.గ్రామాభివృద్ధి కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తేనే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ప్రజల సమస్యలను పరిష్కరించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన మాజీ చైర్మన్ రేగట్టే రాజశేఖర్ రెడ్డి, జిల్లా నాయకులు రేగట్టే నవీన్ రెడ్డి, వార్డ్ సభ్యుడు రేగట్టే ప్రియాంక నరేష్ రెడ్డి, కూకుట్ల శ్రీకాంత్, మాజీ వార్డ్ సభ్యుడు గంట శేఖర్, చీర మల్లేష్, మందుల లింగయ్య, మందుల నర్సింహా , మోటే లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా బండారు శైలజ



**కట్టంగూర్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త,**

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా మండలంలోని పామనగుండ్ల గ్రామానికి చెందిన బండారు శైలజను నియమిస్తూ బిజెపి రాష్ట్ర శాఖ అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు ఉత్తర్వులు జారీ చేశారు. కాగా బిజెపి కార్యవర్గ సభ్యురాలుగా నియమితులైన బండారు శైలజ బిజెపిలో అంకితభావంతో పనిచేస్తూ వివిధ హోదాలలో పనిచేశారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో యువ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా, మహిళా మోర్చ రాష్ట్ర కార్యదర్శిగా, మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా, తుంగతుర్తి నియోజకవర్గ ప్రబారిగా, మహిళా మోర్చా నల్లగొండ జిల్లా ఇన్చార్జిగా పనిచేశారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా సెంట్రల్ సెన్సార్ బోర్డు సభ్యురాలిగా నియమితులై అంకిత భావంతో పనిచేశారు. కాగా బండారు శైలజ భర్త అందే శ్రీనివాస్ ఉమ్మడి నల్గొండ జిల్లా ఆర్ఎస్ఎస్ ప్రచారక్ గా మంచి గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా నియమితులైన బండారు శైలజ మాట్లాడుతూ తాను జీవితాంతం బిజెపి తోనే ఉంటానని, దేశమే ప్రథమమని, పార్టీ ఆ తర్వాతేనేని, వ్యక్తి చివరే అనే దృక్పథంతో పనిచేస్తానని, ఏనాడు పదవులను ఆశించి పనిచేయలేదని తెలిపారు. నిరంతరం సమాజంలోని పౌరులు, వివిధ వర్గాలతో కలిసి వారి కోసం పనిచేస్తూ, వారికి విధేయుడైన కార్యకర్తగా ఉంటూ బిజెపి పార్టీని బలోపేతం చేయడం ద్వారా వారికి సాధికారత కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తానని వెల్లడించారు. రానున్న ఎన్నికలలో తెలంగాణలో బిజెపి అధికారంలో రావడం ఖాయమన్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా నియామకమైన బండారు శైలజను నియోజకవర్గంలోని పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

# ఎల్లారెడ్డిగూడెంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవా కార్యక్రమం

### గ్రామాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా మార్చేందుకు కృషి

**నార్కెట్పల్లి ప్రభాతవార్త, ఏప్రిల్ 03** మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నుండి వచ్చిన ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు చేపట్టిన సేవా కార్యక్రమం గ్రామస్థుల ప్రశంసలు అందుకుంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎల్లేందుల లింగస్వామి స్వయంగా విద్యార్థులతో కలిసి పాల్గొని శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఎల్లేందుల లింగస్వామి మాట్లాడుతూ, సమాజ సేవ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. గ్రామాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచడం ద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉండగలరని, శుభ్రత లేకపోతే రోగాలు వ్యాపించే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సమాజానికి చేస్తున్న సేవ చూసి తనకు గర్వంగా ఉందని కొనియాడారు. భవిష్యత్తులో కూడా గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి




గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వడ్డే అండమ్మ, మాజీ ఉపసర్పంచ్ మరియు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి, వార్డు సభ్యులు మేడి వాసుదేవ్, మేడి రవి, దండు సుమలత, దండు సరస్వతి, నాగరాజు, చెరువుగట్టు దేవస్థాన డైరెక్టర్ బొల్గురి గోపాలకృష్ణ, ఏనుగుల చంద్రశేఖర్, దండు శంకర్, బోయపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం డైరెక్టర్,విద్యార్థులు ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కవిత కొత్త పార్టీకి ముందస్తు శుభాకాంక్షలు తెలిపిన లింగం గౌడ్

### జాగృతి సన్నాహక సమావేశంలో పాల్గొన్న నేతలు



**నార్కెట్ పల్లి ప్రభాతవార్త , ఏప్రిల్ 03** తెలంగాణ జాగృతి కేంద్ర కార్యాలయంలో జాగృతి అధ్యక్షురాలు కవిత అధ్యక్షతన ఈ నెల 25న జరగనున్న నూతన రాజకీయ పార్టీ ఆవిర్భావానికి సంబంధించి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానం మేరకు తెలంగాణ జాగృతి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జ్ డా. టీజీ లింగం గౌడ్ హాజరై, కవిత కొత్త పార్టీ ఆవిర్భావానికి ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్త పార్టీ ప్రజలకు మంచి సేవ చేయాలని ఆకాంక్షించారు.పార్టీ బలోపేతానికి అవసరమైన చర్యలపై చర్చించారు.ఈ సమావేశంలో నియోజకవర్గ కోకన్వీనర్లు బలికె నిరంజన్, పవన్, తారక్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

# అనాథలైన చిన్నారులకు ఆపద్బాంధవుడు ఫౌండేషన్ అండ

### ..1.01 లక్షల ఆర్థిక సహాయం, నిత్యావసర వస్తువుల పంపిణీ

**నార్కట్ పల్లి ప్రభాతవార్త, ఏప్రిల్ 03** నల్గొండ జిల్లా నిడమనూరు గ్రామానికి చెందిన పిడుగు అశోక్ దివ్యభారతి దంపతులు అకాల మరణం చెందడంతో వారి ముగ్గురు చిన్న ఆడపిల్లలు అనాథలుగా మారిన విషాద ఘటన స్థానికులను కలచివేసింది.ఈ నేపథ్యంలో మానవత్వంతో ముందుకు వచ్చిన ఆపద్బాంధవుడు ఫౌండేషన్ - నల్గొండ, బాధిత చిన్నారుల కుటుంబానికి అండగా నిలిచింది. ఫౌండేషన్ తరపున ..1,01,000 ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు ..21,000 విలువైన నిత్యావసర వస్తువులు, బట్టలు, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు పంజాల శశికుమార్ మాట్లాడుతూ, ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్క దాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా కొనసాగించేందుకు సమాజం మొత్తం సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పొట్టపాక గణేష్, జనరల్ సెక్రటరీ స్వప్న యాదవ్, ట్రెజరర్ శ్రీకాంత్ చారి, సభ్యులు బాజా అరుణ్, దూదిమెట్ల సాయికుమార్, శ్రవణ్, హరికృష్ణ, బండారపు నరేష్, వినయ్ గౌడ్, బాబు, మేడి సురేష్, దూదిమెట్ల వేణు యాదవ్, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.




# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**కట్టంగూర్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త,**



లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో కట్టంగూర్ నకు చెందిన సుంకరబోయిన సైదులు యాదమ్మ (మమత మిల్క్ సెంటర్) సహకారంతో గురువారం కట్టంగూర్ గ్రామపంచాయతీ వద్ద జరిగిన గ్రామసభలో అధికారులకు గ్రామస్తులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని తహశీల్దార్ ఏ.పుష్పలత ప్రారంభించి మాట్లాడారు. లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని కొనియాడారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముక్కామల శ్యామల శేఖర్ సెక్రటరీ వడ్లకొండ అశోక్ గౌడ్ , ఉప సర్పంచ్ గుండు రాంబాబు గౌడ్ , క్లబ్ ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, ట్రెజరర్ పోగుల రాములు, ఉపాధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వర్లు, సభ్యులు మన్నెం అంజయ్య, గోషిక ఉమాపతి, రాపోలు వెంకటేశ్వర్లు, కడవేరు మల్లికార్జున్, జెల్లా అశోక్, వార్డు సభ్యులు ఆశా వర్కర్లు తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులుగా రేఖల బిక్షం

**కట్టంగూర్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త,**



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులుగా మండలంలోని ఇస్మాయిల్ పల్లి గ్రామానికి చెందిన రేఖల బిక్షం ను నియమిస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రేఖల బిక్షం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను ఐక్య పరుస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం కోసం, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ కు, సంఘం జిల్లా అధ్యక్షులు కే.శ్రీనివాస్ కు, ప్రధాన కార్యదర్శి పి సురేందర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు రేకల బిక్షంను అభినందించారు.

# అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::**

మండలంలోని పాలంపేట గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు గ్రామంలోని అంబేద్కర్ యువత ఆధ్వర్యంలో శుక్రవారం శంకుస్థాపన చేశారు. పాలంపేట బస్టాండ్ సెంటర్ వద్ద విగ్రహ ప్రతిష్టాపన చేస్తున్నట్లు అంబేద్కర్ యూత్ సభ్యులు పుల్యాల రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, అంబేద్కర్ యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధంపై కలెక్టర్ కొరడా

## నిర్లక్ష్యానికి సస్పెన్షన్ దెబ్బ

## బీబీనగర్ పంచాయతీ కార్యదర్శి సస్పెండ్

**బీబీనగర్ ,ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** బీబీనగర్ మండల కేంద్రంలో పారిశుద్ధ నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం వెలుగు చూడడంతో జిల్లా పరిపాలన కఠిన చర్యలకు దిగింది. మండల కేంద్రంలో చెత్త పేరుకుపోవడం, కాలువలు మూసుకు పోవడం, దుర్వాసనలు వ్యాపించడం వంటి సమస్యలు తీవ్రంగా ఉండటంపై జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితిని సమీక్షించిన అనంతరం బాధ్యుడిగా ఉన్న పంచాయతీ కార్యదర్శి జాకీర్‌ను తక్షణమే సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల బీబీనగర్ మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనికి చేశారు . ముఖ్యంగా చెత్త సకాలంలో తొలగించకపోవడం, డ్రైనేజీ వ్యవస్థను పట్టించుకోకపోవడం, పరిశుభ్రత పనులను నిర్లక్ష్యం చేయడం వంటి అంశాలు తీవ్రంగా పరిగణించ బడ్డాయి. ఈ నేపథ్యంలో బాధ్యతాయుతంగా వ్యవహరించని అధికారిపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా ఇతరులకు హెచ్చరికగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామాల్లో పారిశుద్ధంపై ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. ప్రతి పంచాయతీలో రోజువారీ శుభ్రత పనులు పర్యవేక్షించాలని, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం అధికారుల ప్రధాన బాధ్యత అని తెలిపారు. పనిలో నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకపై జిల్లాలోని అన్ని గ్రామాల్లో పారిశుద్ధ పరిస్థితులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎక్కడైనా నిర్లక్ష్యం కనిపిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా వ్యాప్తంగా శుభ్రత కార్యక్రమాలు మరింత కట్టుదిట్టంగా అమలు చేయాలని స్పష్టం చేశారు.

# తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగిస్తాం

కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున



**నల్గొండ టౌన్ ఏప్రిల్ 03, ప్రభాత వార్త:** తెలంగాణ తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య ఆశయాలను సాధించడానికి కట్టుబడి ఉన్నామని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున తెలిపారు. శుక్రవారం కెవిపిఎస్ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలోని దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. దొడ్డి కొమురయ్య పేరు తెలంగాణ రైతాంగ పోరాటాల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. సుమారు 1920 ప్రాంతంలో నల్గొండ జిల్లా కడవెండి గ్రామంలో జన్మించిన కొమురయ్య, నిజాం పాలనలో సామంతుల దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన రైతాంగ ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్నారు. 1946లో దొరల గుండాల కాల్పుల్లో అమరుడయ్యారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి తొలి అమరుడిగా ఆయన గుర్తింపు పొందారు. ఆయన మరణంతో ఉద్యమం మరింత ఉధృతమైందన్నారు. కొమురయ్య పోరాట స్ఫూర్తి, సామాజిక అన్యాయానికి వ్యతిరేకంగా ధైర్యంగా నిలబడటం పేద రైతుల హక్కుల కోసం ప్రాణత్యాగం చేయడం సమానత్వ సమాజం కోసం నిరంతర పోరాటం సమాజానికి సందేశం అందించారని అన్నారు. అన్యాయానికి ఎదురు నిలబడాలని, భూమి, జీవన హక్కుల కోసం ఐక్యత అవసరం కుల, వర్గ భేదాలు లేకుండా సమాన హక్కులు ఉండాలని, యువత సామాజిక సమస్యలపై స్పందించి పోరాట పంథాను కొనసాగించాలని, దొడ్డి కొమురయ్య జీవితం మనకు గొప్ప పాఠం చెబుతుందని, అన్యాయం ఎక్కడ ఉన్నా ఎదుర్కోవాలని, ప్రజల కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయన జయంతి సందర్భంగా కొమురయ్య త్యాగాలను స్మరించుకుంటూ సమానత్వం – న్యాయం కోసం ముందుకు సాగుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు, సామాజిక ప్రజాసంఘాల నాయకులు, జిల్లా అధికారులు, గీతా కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండా వెంకన్న, నరసింహ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని తక్షణమే అమలు చేయాలి

– తెవ్యకాసం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య



**చిట్యాల రూరల్, ఏప్రిల్ 03, ప్రభాతవార్త :** భూమిలేని వ్యవసాయ కూలీలకు రెండు విడతల్లో రూ.6 వేల చొప్పున ఏటా రూ.12 వేలు అందిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చినప్పటికీ రెండేళ్లు గడిచినా ఆ పథకం అమలుపై ప్రభుత్వం దృష్టి సారించలేదని, ప్రభుత్వం ఇప్పటికైనా పథకాన్ని తక్షణమే అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (తెవ్యకాసం) రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య డిమాండ్ చేశారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన సంఘం నాయకులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. కూలీలతో మాట్లాడి ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నిబంధనల వల్ల కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, చెమటోడ్చి పనిచేస్తున్న కార్మికులకు తగిన వేతనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోజుకు రూ.800 కూలి ఇవ్వాలని, కొలతల పద్ధతిని రద్దు చేయాలన్నారు. పని ప్రదేశంలో కార్మికులకు అవసరమైన పనిముట్లు, తాగునీరు, టెంట్లు, ఫస్ట్ ఎయిడ్ సదుపాయాలు తక్షణమే కల్పించాలని కోరారు. అలాగే 50 సంవత్సరాలు పైబడిన కార్మికులకు రూ.3000 పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని, రెండు పూటలా ఫోటో విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షురాలిగా అంతటి రాధ, ఉపాధ్యక్షురాలిగా కొంతం మణెమ్మ, కార్య దర్శిగా జవ్వాజి అలివేలు, సహాయ కార్యదర్శిగా మారగోని విజయ, కోశాధి కారిగా కాసర్ల ముత్తయ్యతో పాటు 11 మంది సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, కంకల సరిత, మస్కు యాదమ్మ, అచ్చిన ఐలమ్మ, గోపగోని హేమలత, కొయగూర శారద, కుంభం సుజాత, రెడపాక అమృత, రాచకొండ లక్ష్మమ్మ, కుక్కల నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణపల్లి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా బండి మధు గౌడ్

**బీబీనగర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా బండి మధు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కొలను భాస్కర్ రెడ్డి లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొలను వాణి కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ అందె యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ మంత్రి బాలరాజు, భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సురకంటి సుధాకర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ సురకంటి బాల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పెరుమాండ్ల అమరేందర్, వార్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కొలను కొండల్ రెడ్డి, వల్లపు బాలయ్య పాల్గొన్నారు.



# నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ

సర్పంచ్ తూటిపల్లి సత్తమ్మ నాగేష్



**పెద్ద అడిశర్లపల్లి, 03ఏప్రిల్ ప్రభాతవార్త:** పిఏపల్లి మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామమలో ఈ రోజు ఉపాధి హామీ పథకం నుండి 20 లక్షల నిధులు మంజూరు కావడంతో గ్రామపంచాయతీ స్థానిక సర్పంచ్ తూటిపల్లి సత్తమ్మ నాగేష్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని గ్రామాల అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసి గ్రామాలను అభివృద్ధి పరిచేందుకు ఎంతో కృషి చేయడం జరుగుతుందని అన్నారు, అదేవిధంగా మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మా ణ పనులు కొనసాగుతున్నప్పటికీ మళ్లీ రెండో విడతలు మరిన్ని ఇందిరమ్మ పథకాలు మంజూరు స్థానిక ఎమ్మెల్యే ద్వారా కృషి చేస్తామని అన్నారు. దీంతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎకరానికి 6000 చొప్పు న రైతు భరోసా నిధులు విడుదల చేయడం జరిగిందని అన్నారు. మిగతా 45 రోజుల్లో పూర్తిస్థాయిలో రైతు భరోసా నిధులు చేయడం జరుగుతుందని సూచించారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పిట్టల యాదగిరి, పంచాయతీరాజ్ ఏఈ చంద్రశేఖర్, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

# అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించిన వేముల





**నకిరేకల్, ఏప్రిల్ 03, ప్రభాతవార్త :** నకిరేకల్ మున్సిపాలిటీకి చెందిన కప్పల వసంత, పన్నాలగూడెంకు చెందిన పన్నాల నాగిరెడ్డిలు ఇటీవల అనారోగ్యానికి గురై వేర్వేరు ఆసు పత్రుల్లో చికిత్స పొంది ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. శుక్రవారం విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం బాధితుల నివాసాలకి వెళ్లి వారిని పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి, వైద్య వివరాలు,, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈసంద ర్భంగా వైద్యుల సలహాలతో త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూర్ ఎం నూతన ఎస్సై కి ఎన్ వై ఎం ఆధ్వర్యంలో సన్మానం.

**ఆత్మకూర్ ఎం ఏప్రిల్ 3 ప్రభాతవార్త.** ఆత్మకూర్ ఎం ఎస్ ఐ లక్ష్మీనారాయణ కు నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో కలిసి శుక్రవారం నాడు ఘనంగా శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి అధ్యక్షులు దొంతర బోయిన మురళీకృష్ణ ,ప్రధాన కార్యదర్శి యాస మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు గుండె గాని కిరణ్ గౌడ్ ,గడ్డం సతీష్ గౌడ్, క్రీడా కార్యదర్శి మాద నరేష్ గౌడ్, సభ్యులు లోడి క్రాంతి, గట్టు విశాల్ , భరత్ తదితరులు పాల్గొన్నారు.

# వంగపల్లి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీపై స్పష్టత ఇవ్వాలి

### మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి డిమాండ్

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** జిల్లాలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ అంశం మళ్లీ చర్చనీయాంశంగా మారింది. తాజాగా తిప్పర్తి మండలంలో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక - 99 రోజుల కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన ప్రకటనల నేపథ్యంలో భువనగిరి నియోజకవర్గంలో కూడా ఇదే విధానం అమలు చేయాలనే డిమాండ్ వినిపిస్తోంది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, తిప్పర్తి మండలంలో ఇప్పటికే 130 మందికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించడమే కాకుండా, ఇళ్లలోకి ప్రవేశించే ప్రతి లబ్ధిదారునికి రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తామని మంత్రి ప్రకటించడం అభినందనీయమని పేర్కొన్నారు. పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న కట్టుబాటును ఇది ప్రతిబింబిస్తోందని తెలిపారు. అయితే ఇదే విధానం భువనగిరి పరిధిలోని వంగపల్లి, బోనగిరి ప్రాంతాలకు వర్తిస్తుందా లేదా అన్నది స్పష్టత ఇవ్వాలని ఆమె కోరారు. గతంలో వంగపల్లిలో 40 ఇళ్లు, బోనగిరిలో 44 ఇళ్లకు సంబంధించి అధికారులు గ్రామ సభలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఆ లబ్ధిదారులకు



మంజూరు పత్రాలు (పట్టాలు) అందజేయలేకపోయారని, దీంతో ఇళ్ల పంపిణీ ప్రక్రియ నిలిచిపోయిందని వివరించారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన ఈ ఇళ్లు ఖాళీగా ఉండటంతో అవి పాడె ైపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు గృహ సదుపాయం కల్పించేందుకు ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో, భువనగిరి నియోజక వర్గంలో కూడా పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు కేటాయించాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే తిప్పర్తి మండలంలో ప్రకటించిన రూ.20 వేల ఆర్థిక సాయం వంగపల్లి, బోనగిరి లబ్ధిదారులకు కూడా వర్తింపజేయాలని కోరారు. ఇలా చేస్తే పేద కుటుంబాలకు గృహ ప్రవేశ సమయంలో అవసరమైన ఖర్చులకు కొంతమేర ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు.

## రోడ్డు దుస్థితిపై గ్రామస్తుల ఆగ్రహం, భారీ ధర్నా

**గుండాల ఏప్రిల్ 3 ప్రభాతవార్త :**

గుండాల మండల కేంద్రం నుంచి గంగాపురం నుంచి సూర్యాపేట జనగామ రోడ్డు వరకు వెళ్లే రోడ్డు అధ్వానంగా మారడంతో గ్రామ ప్రజలు ఐక్యంగా ముందుకు వచ్చి భారీ ధర్నా నిర్వహించారు. పలుమార్లు అధికారులకు విజ్ఞప్తులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రజలు రోడ్డుపైకి వచ్చారు. గ్రామంలో ప్రధాన రహదారులు పూర్తిగా దెబ్బతిని గుంతలతో నిండిపోయాయి. వర్షాకాలంలో మట్టి, నీరు నిలిచిపోవడంతో రాకపోకలు మరింత కష్టసాధ్యంగా మారుతున్నాయని ప్రజలు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు పాఠశాలకు వెళ్లడంలో ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఆసుపత్రులకు తరలించడం కూడా కష్టమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ, వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని, శాశ్వత పరిష్కారం కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యను పట్టించుకోకపోతే మరింత పెద్ద స్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ ధర్నాలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు పింగళి విజయ్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఎం.డి అలీం,



చీనూరి నర్సయ్య, దయ్యాల అరవింద్, ఎం.డి సర్దార్, భారతీయ జనతా పార్టీ నాయకులు బుక్క చంద్రశేఖర్, కాళీ శ్రీను, గొల్లపల్లి సురేష్ శ్రీకాంత్, బీఆర్ఎస్ నాయకులు అల్వాల అంజయ్య, అల్వాల కృష్ణ, అల్వాల ఐలేష్, అల్వాల బిక్షమయ్య, ఎం.డి యాకూబ్, అల్వాల సోమయ్య అనిల్ పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు కాళీ సుమలత, అన్నయ్య, కృష్ణ, గొల్లపల్లి సురేష్, గ్రామ మహిళలు ప్రమీల, లక్ష్మి, నర్సమ్మ తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు. విద్యార్థులు చరణ్, అభి సాయి, బన్నీ, పండు, మహేశ్ కూడా ధర్నాలో పాల్గొని సమస్య తీవ్రతను తెలియజేశారు. గ్రామ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్థానిక అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## మోత్కూరు మున్సిపాలిటీలో ఏం జరుగుతుంది?

**మోత్కూర్ ఏప్రిల్ 3 ప్రభాతవార్త** మోత్కూరు మున్సిపాలిటీ అభివృద్ధికి 15 కోట్ల నిధులు మంజూరు విషయంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ వర్సెస్ కాంగ్రెస్ లో రెండు గ్రూపులుగా విడిపోయిన కౌన్సిలర్ మధ్యన వచ్చిన విభేదాలు ముదిరిపాకన పడుతున్నాయి. మున్సిపాలిటీ ఎన్నికలకు ముందు 15 కోట్ల టెండర్ వర్కులు తుంగతుర్తి ఎమ్మెల్యే అను చరుడు సింగిల్ టెండర్ మీద కాంట్రాక్టు దక్కించుకున్నాడు. మాకు తెలియకుండా సింగిల్ టెండర్ ఎలా దక్కించుకుంటారని, పనులు ఎలా నిర్వహిస్తారని మాకు తెలియకుండా పెట్టిన పనులను ఎలా ఆమోదించాలని మున్సిపల్ కౌన్సిల్లో పెట్టిన తీర్మానాలపై కాంగ్రెస్ కౌన్సిలర్ అయిదుగురు టిఆర్ఎస్ కౌన్సిలర్ ముగ్గురు ఎనిమిది మంది మెజార్టీ కౌన్సిలర్లు టెండర్ రద్దు పై వ్యతిరేకంగా సంతకాలు చేశారు. ఎన్నికల్లో గెలిచి మంచి మెజార్టీతో మున్సిపాలిటీని కైవసం చేసుకున్న కాంగ్రెస్ కౌన్సిలర్ల మధ్య ఎమ్మెల్యే మధ్య వివాదాలు తలెత్తడంతో హాట్ టాపిక్ గా మారింది. 15 కోట్ల టెండర్ల రద్దు తీర్మానంపై కౌన్సిలర్లు సంతకాలు చేయడం జీర్ణించుకోలేని ఎమ్మెల్యే చర్చలకు రావాలని ఆహ్వానిచ్చిన కౌన్సిలర్లు సమావేశానికి వెళ్లలేదు. గురువారం మున్సిపల్ సమావేశానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామిల్ హాజరయ్యారు సమావేశం అనంతరం గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్న కౌన్సిలర్లు ఘనగాని శైలజ పన్నాల శ్రీవిద్య హాజరు కాగా వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న కౌన్సిలర్లు కురిమిళ్ళ ప్రమీల మొగుళ్ళ అనురాధ బీసు శ్రీకాంత్ కారుపోతుల వెంకన్న మెంట రమణ దుమ్మకొట్టారు ఎమ్మెల్యే పలుమార్లు ఫోన్ చేసిన హాజరు కాకపోవడంతో ఎమ్మెల్యే వర్సెస్ కౌన్సిలర్ అన్నట్టుగా వివాదం మారడంతో మోత్కూర్ మున్సిపాలిటీలో ఏం జరుగుతుందోనని పలువురు గుసగుస లాడుకుంటున్నారు మున్సిపాలిటీ ఆరంభంలోనే వివాదాలు తలెత్తడంతో అభివృద్ధి కుంటుపడుతుందని ప్రజలు నిరాశ వ్యక్తం చేస్తున్నారు.

## నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**రామన్నపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త** మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్ లో శుక్రవారం రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో నియోజకవర్గ సాధనకు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర రమేష్ గౌడ్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ సాధన కోసం సాధన సమితి కమిటీతో పాటు వివిధ పార్టీల నాయకులు హాజరై విజయవంతం చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. రామన్నపేట నియోజకవర్గంగా ఏర్పడాలని రామన్నపేట ప్రజా ప్రతినిధులకు, నాయకులకు వివిధ పార్టీల వారి అందరికీ ఉందని, ఏది ఏమైనా ఒక ప్రణాళికతో నియోజకవర్గ సాధన సమితి ముందుకు పోతుందని స్పష్టం చేశారు. పార్టీల నాయకులు, సాధన సమితి కలిసి ముందుకు పోతుందని అన్నారు. ఎంపీలను కేంద్ర మంత్రులను కలవడానికి, ప్రజాక్షేత్రంలో పెద్ద ఎత్తున నిరాహార దీక్ష , ర్యాలీ చేయడానికి ఇంకా వివిధ కార్యక్రమాలతో నియోజకవర్గం సాధించడానికి సాధన సమితి వెనకడుగు వేయకుండా ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ గుర్తించి సోషల్ మీడియా ద్వారా ఇతర ప్రత్యామ్నాయ అవకాశాల ద్వారా సహకరించడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ వాల్ పోస్టర్ ఆవిష్కరించిన వారిలో పోచబోయిన మల్లేశం, పోతరాజు శంకరయ్య, వర్కాల గోపాల్, నకరికంటి అశోక్, సాల్వేరు అశోక్, ఎస్ కె చాంద్, గడ్డం యాదగిరి, ఎండి ఫజల్, కూనూరు కృష్ణ, జెట్టి శివప్రసాద్, గొలుసుల ప్రసాద్, గంగాపురం యాదయ్య, కూనూరు శ్రీనివాస్, పున్న వెంకటేశం, సంగిశెట్టి సుదర్శన్, రేఖ యాదయ్య , రచ్చ యాదగిరి, దండుగుల రాములు నకిరెకంటి నరేష్, నకిరెకంటి నరేందర్, బాలగోని గణేష్, ఎర్ర బిక్షపతి, బాలగోని మల్లయ్య, ఎర్ర నర్సయ్య, పెండెం రవీందర్ రామోజీ నరసింహ చారి, కోట సుధాకర్, ఇమామ్, తదితరులు పాల్గొన్నారు.






## ఛత్రపతి శివాజీ 346వ వర్ధంతి ఘనంగా నిర్వహణ

**గుండాల, ఏప్రిల్ 3 (ప్రభాతవార్త):**



మహారాష్ట్ర వీరుడైన ఛత్రపతి శివాజీ మహారాజ్ 346వ వర్ధంతి సందర్భంగా గుండాల మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవనబోయిన ఐలయ్య, ఉప సర్పంచ్ ఆవుల సాయిప్రసాద్ పాల్గొని శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలు యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ అసోసియేషన్ అధ్యక్షులు రొయ్యల ఉపేందర్, ఉపాధ్యక్షులు సూదగాని హరికృష్ణ గౌడ్, మోష, ప్రధాన కార్యదర్శి ఆవుల సాయి తేజ, కోశాధికారి కొడపర్తి శేఖర్, కమిటీ సభ్యులు ఆవుల శివ, సూదగాని యాదగిరి, అవి రెండ్ల సతీష్, బంగారు సోమాచారి, బొల్లం శ్రీహరి, కారుపోతుల మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగగా, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై శివాజీ మహారాజ్‌కు ఘన నివాళులు అర్పించారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరి

**గుండాల ఏప్రిల్ 3 ప్రభాతవార్త :**



మండలంలోని రైతులు తమ పశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ యాకుబ్ సూచించారు. మండలంలోని పెద్దపడిశాల గ్రామంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గాలికుంటు వంటి సీజనల్ వ్యాధులు పశువులకు తీవ్ర నష్టం కలిగించే అవకాశం ఉన్నందున ప్రతి రైతు ముందస్తుగా టీకాలు వేయించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత టీకా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని పశువులను రక్షించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో భాగంగా సుమారు 350 పశువులకు టీకాలు వేయడం జరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రణమల్ల అనిత శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ మట్టగజం మల్లేశ్, వెటర్నరీ అసిస్టెంట్ రాజు, గోపాలమిత్రలు గోవిందు, కృష్ణ, నరేష్, శ్రీను, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్ లో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు

**మోత్కూర్ ఏప్రిల్ 3 ప్రభాతవార్త** మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద గల క్రైస్ట్ కల్వరి చర్చ్ లో యేసు క్రీస్తు ప్రపంచ మానవుల రక్షణ,పాప క్షమాపణ కోసం సిల్వాలో రక్తం చిందించి,ప్రాణము అర్పించి మూడవ రోజు తిరిగి లేచిన మహా దేవుడని బైబిల్ సందేశాన్నీ పాస్టర్ సైమన్ శుక్రవారం సందేశం అందించారు . భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు నిర్వహించిన క్రైస్తవులు. ఈ కార్యక్రమంలో కవిత, ఏంజెల్ షీబా, బుచ్చమ్మ, ఉపేంద్ర, వసంత, పద్మ, మణి కుమార్, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

## లబ్ధిదారులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్





**మిర్యాలగూడ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త** పేద కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం తకెళ్ళపాడులో ఇందిరమ్మ ఇళ్ళు లబ్ధి దారులు నడింపెల్లి లక్ష్మయ్య, మైనవారి గూడెంలో లబ్ధి దారులు గంగపూరి రేణుకయాదయ్య నూతన ఇందిరమ్మ ఇళ్ళును ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్నా కైలాష్ నేతతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో బడుగు, బలహీన వర్గాల సంక్షేమ అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. సామాజిక సమానత్వం, పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం ప్రారంభమై ఎడాది పూర్తయిన సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ళు లబ్ధిదారుడి ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో కలిసి సన్నబియ్యం తో సహపంక్తి భోజనం చేశారు. తక్కెళ్ళపాడు మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండు నరేందర్ గౌడ్, మండలపార్టీ అధ్యక్షులు బసవయ్య గౌడ్, సర్పంచులు చిటికల సుజాతజానయ్య, జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి, మేక సైదులు, ఉప సర్పంచులు బైరం మురళి, కుసుమ సుదర్శన్ రెడ్డి, నాయకులు వెంకన్న,సత్యం, గ్రామ శాఖ అధ్యక్షులు దొంతగాని బిక్షం, యూత్ అధ్యక్షులు వినయ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ దొడ్డి కొమరయ్యను ఆదర్శంగా తీసుకోవాలి

మిర్యాలగూడ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త




మిర్యాలగూడ పట్టణంలో బీసీ భవనంలో శుక్రవారం దొడ్డి కొమరయ్య జయంతినీ పురస్కరించుకొని మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు ఎర్రయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి చేగొండి మురళీ యాదవ్, గౌరవ సలహా దారులు మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దొడ్డి కొమురయ్యను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, బీసీ జేఏసీ కొ కన్వీనర్ దాసరాజు జయరాజు, నాగేశ్వరరావు యాదవ్, సామాజిక వేత్త డాక్టర్ రాజు, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ నాయక్,జిల్లా నాయకులు రాపోలు పరమేష్, పిల్లలమర్రి రవికుమార్ పున్న రాములు, రావిరాల ప్రకాష్,రవీందర్ గౌడ్ ఫరూక్, తదితరులు పాల్గొన్నారు.

## రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్

### అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

### మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ లక్ష్మయ్య

**మిర్యాలగూడ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త** అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య హెచ్చరించారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం పరిధిలోని తడకమల్ల గ్రామ శివారులోని మూసి వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్ లను గుర్తించి సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు. అదేవిదంగా ట్రాక్టర్ యజమానులు సిలివేరు ఆదినారాయణ, చేనగాని వెంకటేశ్వర్లు తో పాటు డ్రైవర్ అలవాల నాగరాజు లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.



## పేదలకు వరం సీఎం సహాయనిది పథకం:.

### ఎమ్మెల్సీ శంకర్ నాయక్.



**మిర్యాలగూడ,ఏప్రిల్ 3. ప్రభాతవార్త:** పేదలకు ప్రభుత్వ ఖర్చుతో కార్పొరేట్ వైద్యం అందించేందుకు అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేద రోగులకు వరం లాంటిదని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. గురువారం స్థానికంగా తన క్యాంపు కార్యాలయంలో వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో వైద్యసాయం అందించేందుకు తక్షణ సహాయంగా ఈ పథకం అర్హులైన వారందరికీ అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలికాంతారెడ్డి, బొంగర్ల సుకన్య వినోద్, పలు మండలాల కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

### గాజుల తిరుమల్ రావు

నూతనకల్.. ఏప్రిల్ 03 ప్రభాతవార్త.



.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని తుంగతుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మండల పరిధిలోని ఎడవల్లి గ్రామంలో మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు మద్దతు ధరలు లభించేందుకు కొనుగోలు కేంద్రాలు కీలకమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా ధాన్యం కొనుగోలు ఆలస్యం కావడం వల్ల రైతులు నష్టపోతున్నారని తెలిపారు. అధికారులు నిరక్ష ్యం చేస్తే రైతులు ధాన్యాన్ని దళారులకు మిల్లర్లకు విక్రయించి నష్టపోయే అవకాశం ఉందని వెంటనే కొనుగోలు ప్రక్రియ ప్రారంభించి, రైతులకు మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మిర్యాలగూడ వార్త

## హిందూ సంఘటిత శక్తి శివాజీ మహారాజ్

మిర్యాలగూడ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



హిందూ సంఘటిత శక్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ అని ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ నాగరాజు, విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ జనార్దన్ లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎస్ పీ ఆర్ పాఠశాలలో హిందూవాహిణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సంఘటిత శక్తితోనే హిందూ సమాజం చైతన్యం అవుతుందని, శివాజీ స్ఫూర్తితో యువత ధర్మ పరిరక్షణకు కంకణబద్ధులు కావాలని పిలుపు నిచ్చారు. శివాజీ స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు చాటేలా విగ్రహ నిర్మాణం చేపట్టాలని కోరారు. అనంతరం శివాజీ మహారాజ్ విగ్రహ నిర్మాణ కమిటీ అధ్యక్షులుగా ఘంటా సంతోష్ రెడ్డి, కార్యదర్శులుగా పెద్దిబోయిన రామకృష్ణ, చెరుపల్లి కరుణాకర్ కోశాధికారిగా చీదల్ల సత్యనారాయణలను ప్రకటించి కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వీ హెచ్ పీ ఎస్ జిల్లా అధ్యక్షులు గార్లపాటి ఉమాకర్ రెడ్డి, రేపాల పురుషోత్తం రెడ్డి, గూడూరు శ్రీనివాస్, కర్నాటి రమేష్, సోమలింగం, సుధాకర్, గిరి, వెంకటేశ్వర్లు, మారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తకెళ్ళపాడు గ్రామంలో గుడ్ ఫ్రైడే వేడుకలు

### పాల్గొన్న ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్





**మిర్యాలగూడ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త** మానవాళి పాప విముక్తి కోసం ప్రాణత్యాగం చేసిన కరుణామయుడు యేసుక్రీస్తు అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని తకెళ్ళపాడు గ్రామంలో జరిగిన గుడ్ ఫ్రైడే వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసి మాట్లాడారు. యేసుప్రభువు లోకానికి అందించిన గొప్ప ఆయుధాలు ప్రేమ, సహనం, త్యాగం అన్నారు. శాంతి మార్గంలో క్రీస్తు త్యాగ నిరతిని స్మరిస్తూ, పేదలకు సేవ చేయడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో టిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత, ఫాస్టర్లు, మండల పార్టీ అధ్యక్షులు బసవయ్య గౌడ్, సీనియర్ నాయకులు గుండు నరేందర్ గౌడ్,సర్పంచ్ చిటికెల సుజాత, ఉపసర్పంచులు బైరం మురళి, కుసుమ సుదర్శన్ రెడ్డి, నాయకులు వెంకన్న,సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దొడ్డి కొమరయ్య జయంతి

**నేరేడుచర్ల ఏప్రిల్ 3 ప్రభాతవార్త**

తెలంగాణ సాయుధ పోరాటంలో నేలకొరిగిన తొలి అమరజీవి దొడ్డి కొమరయ్య99 వ జయంతిని శుక్రవారం నేరేడుచర్లలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ 1947లో భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ వాటి నిజాం నవాబు యొక్క స్వార్థం వల్ల తెలంగాణ రాష్ట్రానికి స్వాతంత్రం రాకపోవడంతో ఆనాడు కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు జరిగిన సాయుధ పోరాటంలో నేలకొరిగి తెలంగాణ పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన ఘన చరిత్ర దొడ్డి కొమరయ్యది అని ఆయన గుర్తు చేశారు, దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తితో నాడు నాలుగువేల మంది యువకిశోరాల ఆత్మ బలిదానంతో తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో విలీనమై ఈనాడు మనమంతా భారతీయ్యుల అని సగర్వంగా తలెత్తుకొని జీవించడానికి దొడ్డి కొమురయ్య చేసిన ప్రాణ త్యాగ



ఫలితమే అన్నారుఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఏఐటీయూసీ మండలాధ్యక్షుడు ఊదర వెంకన్న బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, బీసీ హక్కుల సాధన సమితి పట్టణ అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ కడమంచి సైదులు యర్రమాద శేఖర్ రమేష్ శ్రీరాములు పాల్గొన్నారు

# క్రీస్తు నిస్వార్థ త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే

**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :**



క్రీస్తు సిలువపై తన మరణం ద్వారా,సమస్త మానవాళి కోసం చేసిన నిస్వార్థ త్యాగానికి, ప్రేమకు ప్రతీకగా గుడ్ ఫ్రైడే నిలుస్తుందని విచారణ గురువు ఫాదర్ సాగర్ అన్నారు.శుక్రవారం హుజూర్ నగర్ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ చర్చిలో గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రీస్తు మరణ వృత్తాంతాన్ని చాటే 14 స్థలాల వద్ద ప్రార్థనలతో పవిత్ర సిలువ మార్గాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఫాదర్ సాగర్ మాట్లాడుతూ లోతైన పాప కూపంలో పడిన సమస్త మానవాళిని క్రీస్తు తన బిడ్డలుగా భావించి,వారి పాపాల పరిహా రార్థమై సిలువపై తన రక్తాన్ని చిందించాడని పేర్కొన్నారు. ప్రేమ, కరుణ, త్యాగం ,క్షమాగుణం లాంటి మహత్యాలను ప్రపంచానికి చాటిన యుగకర్త క్రీస్తు అని తెలిపారు. క్రీస్తు త్యాగాన్ని ధ్యానిస్తూ,మన హృద యాలను శుద్ధి చేసుకుని,ఆయన చూపిన ప్రేమ, శాంతిని మన జీవి తాల్లోకి ఆహ్వానించాలని పేర్కొ న్నారు. అనంతరం విశ్వాసులం దరూ సిలువను ముద్దాడారు.క్రీస్తు మరణానికి చిహ్నంగా ఆయన ప్రతిమను ప్రత్యేక వస్త్రంతో కప్పి ఉంచారు. ఈ ప్రార్థన కార్యక్రమంలో సిస్టర్స్ సుందరమ్మ,పుష్ప, దివ్య, జ్ఞాన సుందరి, అత్యధిక సంఖ్యలో క్యాథలిక్ విశ్వాసులు పాల్గొన్నారు.

# ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**మఠంపల్లి. ఏప్రిల్ 03 ప్రభాతవార్త:**



మండల వ్యాప్తంగా గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవ భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు మండలంలోని రఘునాధపాలెం, పెదవీడు వరదాపురం, చౌటపల్లి మండల కేంద్రంలోని శుభవార్త చర్చిలో గుడ్ ఫ్రైడే సందర్భంగా చర్చిలను అందంగా అలంకరించారు ఉదయం నుండే చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభమయ్యాయి వందలాదిమంది చర్చిలలో ప్రార్థనలో పాల్గొన్నారు. చర్చి ఫాదర్ పోగుల రాజారెడ్డి క్రైస్తవ భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు ఏసుక్రీస్తు మానవాళి చేసిన పాపాల కోసం తన ప్రాణాలను జీసస్ శిలువపై పణంగా పెట్టాడని ఈ రోజును క్రైస్తవ భక్తులు గుడ్ ఫ్రైడే గా చేసుకుంటారని అన్నారు. అనంతరం చర్చిలో దివ్యవలి పూజ కార్యక్రమంలో వందలాదిగా క్రైస్తవ భక్తులు, మఠ కన్యలు, పాల్గొన్నారు అనంతరం గ్రామంలో ఏసుక్రీస్తు సిలువ మార్గం జరిగింది క్రైస్తవ భక్తులు భక్తి గీతాలు ఆలపిస్తూ ఏసుక్రీస్తు సిలువ మోస్తున్న దృశ్యాలను కండ్ల కట్టినట్టుగా చూపించారు అనంతరం చర్చిలో ఏసుక్రీస్తు ను శిలువ వేస్తున్న దృశ్యాలు భక్తులను కంటతడి పెట్టించాయి ఈ కార్యక్రమాలలో వందలాదిగా క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జయంతి.

**ఆత్మకూర్ ఎం ఏప్రిల్ 3 ప్రభాతవార్త.**



తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 99వ జయంతి సందర్భంగా కురుమ సంఘం కురుమ సంఘం ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు జరిపారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల ఆశయాలు ఆయన చేసిన పోరాటాలు ఆకాంక్షిస్తూ నెరవేర్చుకోవాలని అన్నారు. త్వరలో మండల కేంద్రంలో దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.కోరే లక్ష్మణ్, కురుమ సంఘం జిల్లా నాయకుడు కోరే బిక్షపతి, మాజీ సర్పంచ్ బీసు చందర్ గౌడ్ , జన్నాయి కోడెనగేష్, టిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ బిజెపి నాయకులు బండారు సత్యనారాయణ ,సిపిఎం గ్రామ శాఖ అధ్యక్షులు రాచమల్ల సత్తయ్య సిపిఐ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటయ్య సుల్తాన్ పురుషోత్తం ,ఎలగందుల శ్రీనివాసు చంద్రయ్య కనకయ్య కోరే బీరయ్య , కోరే బీరప్ప మజ్జిగ మల్లయ్య అశోక్ ,మజ్జిగ శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మోత్కూర్ ఏప్రిల్ 3 ప్రభాతవార్త** వేసవికాలంలో గ్రామాలలో దొంగతనాలు జరుగుతాయని దొంగల పట్ల గ్రామస్తులు జాగ్రత్తగా ఉండాలని మోత్కూర్ సిఐ వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామంలో సైబర్ నేరాల పట్ల గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వేసవికాలంలో గ్రామ ప్రజలు ఆరుబయట పడుకోకుండా ఇంట్లోనే పడుకోవాలని దొంగల పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు వినియోగించుకోవాలని కోరారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వారి కదలికలను పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ ఎస్సై పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.






# వైభవంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు

**మేళ్ళచెరువు ఏప్రియల్ 3 ప్రభాతవార్త**

స్థానికశ్రీదుర్గాదేవి,శ్రీఇష్టకామేశ్వరీసమేతశ్రీస్వయంభుశంభులింగేశ్వరస్వామి శ్రీగోదాభూనీల సమేత శ్రీవెంకటేశ్వరస్వామి, శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయాలలో శుక్రవారం సంధర్భముగా అమ్మ వార్లకు సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, అభిషేకములు, మంగళ హారతులు, దైవనామస్మరణ భజనలు, విశేష అర్చనలు, ఆరాధ నలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో వెండ్లి లచ్చయ్య, నాగేళ్ళ శంబిరెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివ ధనుంజయ శర్మ, భాణుకిరణ్శర్మ, సాయిమహేశశర్మ, సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమా చార్యులు, నల్లాన్చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, కూన్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, ధర్మకర్తలు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బైపాస్ రోడ్ లో ప్రయాణించి ప్రమాదాలను అరికట్టండి

**ఎస్ఐ రవీందర్**



**నేరేడుచర్ల ఏప్రియల్ 3 ప్రభాతవార్త** నేరేడుచర్ల పట్టణంలో ఉన్న రెండు బైపాస్ రోడ్ల పై ప్రయాణించిట్రాఫిక్ రద్దీతో పాటు ప్రమాదాల నివారణకు సహకరించాలని నేరేడుచర్ల ఎస్సై రవీందర్ సూచించారు. శుక్రవారం సాయంత్రం ట్రాక్టర్ యజమానులు డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగించారు. హుజూర్నగర్, గరిడేపల్లి, పొనుగోడు నుండి వచ్చే టాక్టర్లు శివాలయం బైపాస్ రోడ్డు నుండి గంగమ్మ తల్లి ఎదురుగా హోసన్న మందిర్ బైపాస్ లో నేరేడుచర్ల పట్టణం దాటాలని సూచించారు. ట్రాక్టర్ డ్రైవర్లు తమ వాహనాలకు, ట్రాలీలకు ఎటువంటి నెంబర్ ప్లేట్లు గాని మరియు రేడియం స్టిక్కర్లు గాని లేకుండా రాత్రిపూట ప్రయాణించడం యాక్సిడెంట్లు జరుగు చున్నాయని, ట్రాక్టర్ డ్రైవర్లు టాక్టర్ల మీద మైకులు పెట్టడం వలన కూడా ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున రైతులందరు జాగ్రత్త వహించాలని సూచించారు. అనంతరం ట్రాక్టర్లకు రేడియం స్టిక్కర్లు అంటించారు.

# స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ సేవలు ఎనలేనివి

**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :**



స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ సేవలు ఎనలేనివని మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ రావు అన్నారు. హుజూర్ నగర్ పట్టణంలో శుక్రవారం స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దివంగత కొత్త కృష్ణమూర్తి జ్ఞాపకార్థం కొత్త ప్రవీణ్ నేతృత్వం లో ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంప్ ను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రజల కు ఈ క్యాంపు ద్వారా 550 మందికి ఆరోగ్య పరీక్షలైన షుగర్, బీపీ , ఈసీజీ , 2డి ఏకో , థైరాయిడ్, కంటి పరీక్షలు నిర్వహించి మానవ సేవ యే మాధవ సేవ గా సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్ర మం లో ట్రస్ట్ ప్రధాన కార్యద ర్శి చారుగుండ్ల ప్రవీణ రాజశేఖర్, ఒరుగంటి కిట్టు పాల్గొన్నారు,

# కొమురయ్య స్మారక కేంద్రం ఏర్పాటు చేయాలి

రాజాపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరజీవి దొడ్డి కొమురయ్య 99వ జయంతి సందర్భంగా శుక్రవారం రాజపేట మండల కేంద్రంలో మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, దొడ్డి కొమురయ్య సాగించిన పోరాటం



అజరామమైందన్నారు. పీడిత వర్గాల విముక్తి కోసం ఆ మహనీయుడు చేసిన త్యాగాన్ని వెలకట్టలేమన్నారు. దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తితో తెలంగాణ సమాజం ముందుకు సాగాలన్నారు. అ మహనీయుని స్మారకార్థంగా హైదరాబాదులో స్మారక కేంద్రం తో పాటు ట్యాంక్ బండ్ పై నిలువెత్తు విగ్రహం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కురుమ సంఘం నేతలు గౌర బక్కయ్య, రేగు సిద్ధులు , జన్నె సిద్దులు, ఎమ్మ శ్రీను, కోరే వెంకటయ్య , పోసుగొండ మధు, రావుల ఉపేందర్, వివిధ సంఘాల నేతలు నెమిల కేదారి గౌడ్, రేగు శ్రీశైలం, కొజ్జిగ వీరయ్య, ఏమ్మ బాలరాజు, కొలనుపాక బాలయ్య, కర్రె కిష్టయ్య, బైకని బిక్షపతి, బచ్చని నర్సింలు, దయ్యాల రవి, బండి స్వామి, కనకయ్య, జూకంటి సిద్దులు నారపాక కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజపేటలో గుడ్ ఫ్రైడే వేడుకలు



రాజాపేట ఏప్రిల్ 3 ప్రభాతవార్త

రాజపేట మండల కేంద్రంలోని మిరాకిల్ ప్రేయర్ చర్చ్ లో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు జరిగాయి. ప్రార్థనలు కృతజ్ఞత స్తుతులు స్తోత్రయాగములు కీర్తనలతో ఉపవాసములతో ప్రభువును ఆరాధించారు. అనంతరం దివ్య సందేశం అందించారు. సర్వ మానవాళి పాప పర్యార్థం, లోక కళ్యాణం కొరకు సృష్టికర్త అయిన దేవుడు నశించిపోయిన మానవుల కొరకు కన్య గర్భమందు జన్మించి యజ్ఞ పురుషుడిగా బలి పశువుగా వధింపబడు, వధకు తేబడు గొర్రె పిల్ల వలె సిలువ వేయబడి ఆయన మూడున్నర సంవత్సరాల సేవా పరిచర్యలో అనేక దివ్య సందేశాలు ప్రపంచానికి ఇచ్చి చివరిగా సిలువ మీద ఏడు మాటల సందేశం ఇచ్చారు. సందేశం గూర్చి క్రైస్తవ భక్తులకు సాక్షి పాత్ర మినిస్ట్రీ మిరాకిల్ ప్రేయర్ చర్చి సంఘ వ్యవస్థాపకులు బ్రదర్ జి పాల్ రెడ్డి ఇట్టి ఏడు మాటల వివరణఅందించారు పాస్టర్ సురేష్ ప్రార్థనలతో తదుపరి పండ్లు పలహారములు కూల్ డ్రింక్స్ అందజేశారు. కొందరు 40 రోజుల ఉపవాస ప్రార్థన ముగించుకున్నారు. అనేక క్రీస్తు భక్తులు పాల్గొన్నారు భక్తులైన వారిలో ముఖ్యులు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఎస్తేరు లోదియా రూతు పరిమళ నయోమి దివ్య షారోను జక్కయ్య జకరయ్య యోబు సుధారాణి హేమలత కరుణ దేశ రాష్ట్ర గ్రామాల నాయకుల అధికారుల క్షేమ జీవితం కొరకు ప్రార్థించారు.....

## డైవర్షన్ రోడ్డు తెగిపోవడంతో ప్రయాణికుల తిప్పలు

రాజాపేట, ఏప్రిల్ 3 : ప్రభాతవార్త



మండలంలోని పొట్టిమర్రి వాగులో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రోడ్డు తెగిపోవడంతో గత 15 రోజులుగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాజాపేట మండలంలోని పొట్టిమర్రి వాగులో బ్రిడ్జి నిర్మాణం లో భాగంగా ప్రయాణికుల కోసం తాత్కాలికంగా డైవర్షన్ రోడ్ ఏర్పాటు చేశారు. కాగా ఇటీవలే గంధ మల్ల చెరువు నుంచి కాళేశ్వరం జలాలు విడుదల చేయడంతో వరద ఉధృతికి డైవర్షన్ రోడ్డు తెగిపోయింది. దాంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. రాజాపేట నుంచి యాదగిరిగుట్ట కి వెళ్లే ప్రయాణికులు అదనంగా 15 కిలోమీటర్లు తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. తెగిపోయిన డైవర్షన్ రోడ్డు మరమ్మత్తులు చేపట్టడంలో కాంట్రాక్టర్ ఇటు పాలకులు పట్టించుకోని పాపాన పోవడం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. రోడ్డు సౌకర్యం సరిగ్గా లేకపోవడంతో యాదగిరిగుట్ట నుంచి రాజాపేటకు వచ్చే కొన్ని బస్సులను సైతం నిలిపివేశారు. దాంతో ప్రయాణికులు అప్పుడప్పుడు వచ్చే బస్సులో కిక్కిరిసి ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. వెంటనే డైవర్షన్ రోడ్డు మరమ్మతులు చేపట్టి ప్రయాణికులు ఇబ్బందులు తొలగించాలని మండల ప్రజలు కోరుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం పట్ల ప్రయాణికులు ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

## ప్రజా ఉద్యమాల నిర్మాణానికి తోడ్పాటు నివ్వాలి

తుర్కపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త



ప్రజా పోరాటాలను బలోపేతం చేయడానికి భారత కమ్యూనిస్టు పార్టీకి అన్ని వర్గాల ప్రజలు ఆర్థిక సహకారం అందించి ప్రజా ఉద్యమాల నిర్మాణానికి తోడ్పాటు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ అన్నారు .శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ దేశంలో ఆవిర్భవించి 100 సంవత్సరాలు దాటిన నేపథ్యంలో మతోన్మాద, కార్పోరేట్ కబంధహస్తాల నుండి దేశాన్ని విముక్తి చేసి సమ సమాజ స్థాపన కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్న ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. కార్మికులు రైతులు, మహిళలు ,విద్యార్థులు, యువజనలు తదితర సంఘాలను నిర్మించి వెట్టి చాకిరి నిర్మూలనకు, కార్మికులు, కర్షకులను దోపిడీ నుండి విముక్తి చేయడానికి సిపిఐ పోరాటం సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిల్వర్ దుర్గయ్య, గుంటుపల్లి సత్తయ్య, మన్నోజు సిద్ధి నరసింహ చారి, దుడుక లక్ష్మీనారాయణ పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

తుర్కపల్లి ఏప్రిల్ 2 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామానికి చెందిన బరిగే భాస్కర్ అనారోగ్యంతో మరణించడంతో ఆయన కుటుంబానికి గుజ్జవానికుంట తండా సర్పంచ్ గుగులోతు ధూప్ సింగ్ నాయక్ అంత్యక్రియల నిమిత్తం 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

## కొమురయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి



ఆలేరు ఏప్రిల్ 3, ప్రభాతవార్త :

దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బహదూర్‌పేట కురుమ సంఘం అధ్యక్షులు కుళ్ళ చంద్రశేఖర్ అన్నారు. దొడ్డి కొమురయ్య 99వ జయంతి వేడుకలు పురస్కరించుకొని, శుక్రవారం బహదూర్‌పేట కురుమ సంఘం ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య తెలంగాణ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన మహనీయుడని, ఆయన త్యాగాలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం కొమురయ్య చేసిన పోరాటం ఎప్పటికీ మరవలేనిదని అన్నారు. ఈ కార్యక్రమం లో పెద్ద కురుమ వస్పరి స్వామి, కర్రే సత్తయ్య, మాజి అధ్యక్షులు బీదని కొమ్మురయ్య, కుళ్ళ వెంకటేష్, బర్మ శేఖర్, వట్టిపల్లి సిద్దిరాజు, వెంకటేష్, శ్రీనివాస్, కుళ్ళ సిద్దులు, వస్పరి సంపత్, అయిలయ్య, సోమయ్య, బుచ్చయ్య, జెట్టా సత్యనారాయణ, చిన్నం వెంకటేష్, కేర్రే భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




## విగ్రహాల ఆవిష్కరణకు ఆహ్వానం

రాజాపేట ఏప్రిల్ 3 ప్రభాతవార్త



రాజాపేట గ్రామంలోని నవభారత్ కాలనీలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం ఏప్రిల్ 05, ఆదివారం న ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ని ఆహ్వానించేందుకు నవభారత్ కాలనీ పెద్దలు, యువకులు కలిసి ఆయనను మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించారు. మందకృష్ణ మాదిగ ఆహ్వానాన్ని సానుకూలంగా స్వీకరించి కార్యక్రమానికి హాజరవుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, నాయకులు మరియు యువత పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నవభారత్ యువజన సంఘం సభ్యులు కోరారు.

## స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కుంభం



యాదగిరిగుట్ట ఏప్రిల్ 03, (ప్రభాత వార్త ):

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నర్సిం హా స్వామి వారిని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమర్ రెడ్డి కుటుంబ సమేతం గా దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆల య అర్చకులు పూలమాలతో స్వాగతం పలికారు. అనం తరం ఆయన కు ఆలయ అర్చకులు గర్భాలయం లోని స్వామి అమ్మవార్ల కు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం కుటుంబ సమే తంగా వచ్చిన ఆయన కు ఆలయ అర్చకులు, వేద పండితులు వేదమం త్రాలతో వేదాశీర్వచన చేశారు. తరు వాత ఆయనకు స్వామి వారి లడ్డు ప్రసాదం ఆలయ ఈఓ భవాని శంకర్ అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు, సురేంద్ర చార్యులు, శ్రీనాథచా ర్యులు, శ్రీధరా చార్యులు, అధికారులు సురేందర్ రెడ్డి, సీతారా మాచార్యులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలలో ఉచిత విద్యా సకల సౌకర్యాలు

మోటకొండూర్, ఏప్రిల్ 03, ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలలలో ఉచిత విద్యా సకల సౌకర్యాలు తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తుందని మండల విద్యాశాఖ అధికారి కేతిరెడ్డి రఘురాంరెడ్డి అన్నారు. బడిబాటలో మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో ఇరవై ఒక్క వస్తు వులతో కిట్టును విద్యార్థులకు అంద జేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల ప్రవేశాలు పెంచేందుకు విద్యార్థుల తల్లి దండ్రులతో మాట్లడి వారిని పాఠశాలకు వచ్చేలా ప్రో త్సహించడమే బడి బాట కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. మండల పరిధిలోని ఆరెగూడెం గ్రామంలో సర్పంచ్ పేరబోయిన దివ్య మకర జ్యోతి కార్తీక్ శుక్రవారం బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను బోధి స్తున్నందున ప్రతి తల్లి దండ్రులు తమ యొక్క పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కలకోట రాజగోపాల్, గండమల్ల విశ్వరూపం, కట్కూరి రమేష్, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బేతెస్ధ ఖాసీంపేట లో గుడ్ ఫ్రైడే హోలీ ఫ్రైడే ఆరాధన.

**క్రీస్తు మరణం ప్రేమ క్షమాపణ త్యాగం.బిషప్ దుర్గం హెప్సిబా ప్రభాకర్.**

*సూర్యాపేట ,ఏప్రిల్ 03, ప్రభాతవార్త :*

పట్టణ పరిధిలోని 4వ వార్డు ఖాసీంపేట బేతెస్థ మినిస్ట్రీస్ మెయిన్ చర్చి నందు గుడ్ ఫ్రైడే సందర్భంగా బిషప్ దుర్గం హెప్సిబా ప్రభాకర్ మాట్లాడుతూ క్రీస్తును శిలువ వెయ్యటం, కల్వరి(కపల) కొండ వద్ద అతని మరణం యొక్క జ్ఞాపకాలను గుర్తుచేసుకొనే క్రైస్తవమత విశ్వాసులకి,ప్రపంచ మానవాళికి గొప్ప రక్షణ దినం అనీ,ఈ పవిత్ర వారం సమయంలో పవిత్రమైన మూడు రోజులలో భాగంగా ఈస్టర్ ఆదివారానికి ముందు వచ్చే శుక్రవారం రోజున యేసు క్రీస్తూ మానవాళి పాపములు క్షమించబడుటకొరకు తన్ను తాను శిలువ మరణం కొరకు తన ప్రాణంను అర్పించుకొన్నాడనీ తరచుగా పాసోవర్ పై యూదుల అభిప్రాయంతో సరిగ్గా సరిపోలుతుందనీ దీనిని హోలీ ఫ్రైడే, బ్లాక్ ఫ్రైడే లేదా గ్రేట్ ఫ్రైడే అని కూడా పిలువబడుతుందనీ క్రీస్తు సువార్తల ఆధారంగా క్రీస్తును శిలువ వెయ్యటం శుక్రవారమే జరిగిందనీ రెండు వేర్వేరు సమూహాలచే గుడ్ ఫ్రైడే యొక్క సంవత్సరం సా.శ. 33 గా అంచనా వెయ్యబడిందనీ వాస్తవానికి బైబిలికల్, జూలియన్ క్యాలెండర్ల మధ్య ఉన్న వ్యత్యాసాలు చంద్రవం కద్వారా ఐజాక్ న్యూటన్ అనే ఖగోలా శాస్త్ర వేత్తచే సా.శ. 34 గా చెప్పబడింది శిలువ వేసినప్పుడు చంద్రుని కాంతి తగ్గిపోయి చీకటి అవ్వటం, అదే తేదీన అనగా శుక్రవారం ఏప్రిల్ 3, సా.శ. 33 న గ్రహణం ఏర్పడటం 2:20 చట్టాలలో "మూన్ ఆఫ్ బ్లడ్" పై అపోస్తలీక్ పీటర్ యొక్క సూచనతో సంబంధం కలిగి ఉంటుందనీ ఈ ఆధారంగా చెప్పబడిన ఒక పూర్తి వైవిధ్యమైన ఖగోళపరమైన విధానం సమస్త మానవాళి చేసిన పాపాల కోసం ఆయన సిలువపై ప్రాణాలు అర్పించారని, సైన్ట్ ఫిక్ గా మరియు బిబిలికల్ గా ఋజువు చేయబడిందని అన్నారు.ఈ కార్యక్రమం లో తీతు, బాబు,ఉపేందర్, బాబు, యేసుపాదం, వెంకన్న,జానయ్య తదితరులు పాల్గొన్నారు



# ప్రేమ కరుణతో సర్వం సుసాధ్యం

*సూర్యాపేట, ఏప్రిల్ 03, ప్రభాతవార్త:*

ప్రేమ కరుణ సహనంతో సర్వం సుసాధ్యం చేయవచ్చని నిరూపించిన ఏకైక వ్యక్తి యేసు ప్రభువు అని సూర్యాపేట ఆర్సీఎం చర్చ్ ఫాదర్ రెవరెండ్ కస్పారెడ్డి పేర్కొన్నారు. పరిశుద్ధ శుక్రవారం (గుడ్ ఫ్రైడే) సందర్భంగా శుక్రవారం సూర్యాపేట పట్టణంలోని నిర్మల చర్చి ఆధ్వర్యంలో సిలువ దారి ఏసుక్రీస్తు చివరి రోజులను నాటక రూపంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా పట్టణంలోని నిర్మల చర్చ వద్ద ప్రారంభమైన పరిశుద్ధ సిలువ మార్గం కార్యక్రమం అంబేద్కర్ బొమ్మ, శంకర్ విలాస్, గాంధీ బొమ్మ, ఆకారపు సుదర్శన్ బొమ్మ నుండి నిర్మల ఆసుపత్రిలోని కల్వరికొండ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా యేసుక్రీస్తు మరణానికి సంబంధించిన 14 గుర్తులను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా కస్పారెడ్డి మాట్లాడుతూ... ప్రపంచ మానవాళిని పాపముల నుండి విముక్తులు చేసేందుకు క్రీస్తు ప్రభువు సిలువపై మరణం పొందాడని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు పాపాల నుండి విముక్తులు కావాలని సూచించారు. ఏసుప్రభువు కల్మషం లేకుండా జీవించి శారీరకంగా మరణించినా తిరిగి పునరుత్థానుడయ్యారని తెలిపారు. ప్రజలు యేసు ప్రభువు చూపిన మార్గంలో పయనిస్తూ తోటి వారి పట్ల ప్రేమానురాగాలను కలిగి, క్షమాగుణం ఆప్యాయత అనురాగాలను కలిగి ఉండాలన్నారు. చెడు వ్యసనాలను త్యజించి ప్రభు చూపించిన సన్మార్గం మార్గంలో నడవాలని ఆకాంక్షి ంచారు. అనంతరం సాయంత్రం ఆర్.సి.యం చర్చిలో సిలువ ముద్దు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇతర ఫాదర్ లు, నిర్మల సిస్టర్స్, ఏ వి యం సిస్టర్స్, కాన్సిల్ మెంబెర్స్ ముక్కలా మర్రెడ్డి, వల్లమల్ల బాలాస్వామి, పిండిగ అజయ్, నాగటి ఏసుదాసు, బంధ శ్యాంసన్, పట్టేటి బాలశౌరి, పాండురంగి బాలరాజు, గోపికిరణ్, కతోలిక విశ్వాసులు, తదితరులు పాల్గొన్నారు



# దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు.

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ.**

*సూర్యాపేట, ఏప్రిల్ 03, ప్రభాతవార్త:*

కలెక్టరేట్ కార్యాలయ సమావేశం హాలు నందు బి సి వెల్ఫేర్ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా శుక్రవారం ఆయనకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి వీరమరణం పొందిన యోధుడిగా దొడ్డి కొమురయ్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని, ఆయన ధైర్యం, త్యాగం, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం మనకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. రాజకీయ, సామాజిక రంగాలలో అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన కొమురయ్య ఆశయాలు నేటికీ ప్రసంగించు కుంటున్నామని, రైతుల హక్కులు, పేదల సంక్షేమం కోసం ఆయన చేసిన త్యాగం ఎప్పటికీ మరువలేనిదన్నారు. ఈ సందర్భంలో యువత ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొందుతూ సమాజంలో న్యాయం, సమానత్వం కోసం కృషి చేయాలని,ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలని అన్నారు.బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం జనగాం జిల్లా దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామంలో సాధారణ గొర్రెల పెంపకం దార్ల కుటుంబంలో జన్మించారు, తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభమవడానికి భూమి కోసం భుక్తి కోసం, విముక్తి ఉద్యమంగా పోరాటం మారడానికి దొడ్డి కొమరయ్య అమరత్వమే ప్రధాన కారణమని ఆయన అన్నారు.అనంతరం వివిధ సంఘాల నాయకులు దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో డిటిడిఓ శంకర్ వివిధ సంఘాల నాయకులు జి.సత్యనారాయణ, డాక్టర్ రామ్మూర్తి, చిన్న శ్రీరాములు, వి.సత్యనారాయణ,హుస్సేన్, రాజయ్య, లింగయ్య, పి.గామ య్య తదితర నాయకులు పాల్గొన్నారు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# అర్వపల్లిలో శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని సందర్శించిన దేవాదాయ శాఖ ఏసీ

*జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 03 (ప్రభాత వార్త):*

అర్వపల్లి లోని శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని శుక్రవారం దేవాదాయ శాఖ నల్లగొండ ఏసీ భాస్కర్ శర్మ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ విశిష్టత, పునర్నిర్మాణానికి సంబంధించిన అంశాలపై ఆలయ పూజారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ధర్వేశిపురం ఆలయ అర్చకుడు మహేష్ శర్మ, అర్వపల్లి ఆలయ అర్చకులు రాంబాబు, పవన్ తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేట వార్త

# పుల్లయ్య మృతి సిపిఎం పార్టీకి తీరని లోటు

*నూతనకల్.. ఏప్రిల్ 03 ప్రభాతవార్త...*

మండల పరిధిలోని శిల్పకుంట్ల గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పులుసు పుల్లయ్య మృతి సిపిఎం పార్టీకి తీరని లోటు



అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి సర్పంచ్ అంజిపల్లి నరసమ్మ ఉప సర్పంచ్ సామ సురేందర్ రెడ్డి అన్నారు శుక్రవారం వారి భౌతిక దేహానికి పార్టీ జెండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి ఎనలేని కృషి చేశాడని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో తొట్ల లింగయ్య సైదులు బొజ్జ శీను సామ వెంకటరెడ్డి తొట్ల అచ్చయ్య బత్తుల తిరుమలేష్ కూసు రామచంద్రు కట్ట నర్సిరెడ్డి భువనగిరి రామచంద్రు మున్న నాగమల్లు తదితరులు నివాళులర్పించారు

# సూర్యనాయక్ తండలో వివాహ వేడుకలో పాల్గొన్న నేతలు

*జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 03 (ప్రభాత వార్త):*

జాజిరెడ్డిగూడెం మండలం సూర్యనాయక్ తండ గ్రామపంచాయతీ



పరిధిలోని వీర్యనాయక్ తండలో బాణావత్ గోవిందా (లేట్ బూబా) కుమార్తె అనిత – సతీష్‌ల వివాహానికి ఉమ్మడి జాజిరెడ్డిగూడెం మండల మాజీ పిఏసిఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సూర్యనాయక్ తండ సర్పంచ్ లూనావత్ కృష్ణతో పాటు వార్డు సభ్యులు శిరీష రాజేష్, భూక్యా నర్సింహా, బుజ్జి భద్రు నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు రాజేష్, బాణావత్ వెంకన్న, రెడ్యా నాయక్, సైదులు, రామావత్ సోమ్లా, నాగులు, లూనావత్ రవి, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్ చేతుల మీదుగా టిఫిన్ సెంటర్ ప్రారంభం

*జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 03 (ప్రభాత వార్త):*

అర్వపల్లి మెయిన్ సెంటర్‌లో మామిడి రవి టిఫిన్ సెంటర్‌ను శుక్రవారం సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్, ఉప సర్పంచ్ మామిడి శ్రీనివాస్ ముదిరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ యువత స్వశక్తితో ఎదగాలని, స్వయం ఉపాధి దిశగా ముందుకు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మామిడి మల్లేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బైరబోయిన సైదులు, బైరబోయిన మహారాజు, సాయిని వీరస్వామి, లింగంపల్లి సైదులు, పోలోజు మదనాచారి, చిల్ల సైదులు, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయిని మనోహర్, వాకిటి నాగరాజు, మాగి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విప్ గురించి మాట్లాడే స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదు



**తుర్కపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గురించి మాట్లాడే స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హత లేని బీఆర్ఎస్ నాయకులు నిన్న నిర్వహించిన మీడియా సమావేశంలో బీర్ల ఐలయ్య పై చేసిన ఆరోపణలు అవాస్తవమని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై దేశవ్యాప్తంగా విమర్శలు వస్తున్నాయని పార్లమెంటు సమావేశాల్లో కూడా ఆ ప్రాజెక్టుకు అవినీతి అంశాలు వెలుగులోకి వచ్చాయని అన్నారు. బీర్ల అయిలయ్య స్వంత ఖర్చులతో సుమారు 100 చెరువులను నింపుతూ రైతులకు, ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ఆయన చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు అర్థం లేని విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే కృషితో నియోజకవర్గానికి 3700 ఇందిరమ్మ ఇండ్లు మంజూరై పేదల సొంతింటి కల నెరవేరింది అన్నారు. వాసాలమర్రి గ్రామంలో సుమారు 200 ఇండ్లు నిర్మాణం జరుగుతోందని నియోజకవర్గంలో రోడ్డు నిర్మాణం విద్యాభివృద్ధి కోసం ,ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి ,జిల్లా సర్పంచుల ఫోరం ప్రచార కార్యదర్శి భూక్య రాజారాం నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్టు నాయక్, డిసిసి అధ్యక్షుడు ధనావత్ భాస్కర్ నాయక్ ,అయినాల మహేందర్ రెడ్డి, మోహన్ బాబు, గడ్డమీది నిఖిల్ గౌడ్, బాలు యాదవ్, విజయ్ నాయక్ పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మేస్త్రీల గండం.

**.. రాజాపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త**



దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించడం లేదనే సామెత రాజపేట మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అచ్చుగా సరిపోతుందని చెప్పొచ్చు. పూజలో నా భారీ ఇలా కూడా లేదు కదా ఎక్కువమంది లబ్ధిదారులు మేస్త్రీల వల్ల అనేక ఇబ్బందులు పడుతూ అప్పుల పాలవుతున్నారు. అసంపూర్తి నిర్మాణాలతో అరగోస పడుతున్నారు. ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి వస్తున్నాయని సాకుతో పేదలని చూడకుండా కనికరం లేకుండా కొందరు మేస్త్రీలు వ్యవహరిస్తున్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం సమయంలో ఒప్పందం ప్రకారం మేస్త్రీలు మర్చిపోకుండా సకాలంలో నిర్మాణాలు పూర్తి చేయకుండా డబ్బుల విషయంలో ఎక్కువగా మహిళల నుండి వసూలు చేస్తూ లబ్ధిదారులను అవస్థలు పెడుతున్నారు. ఈ విషయం సంబంధిత గృహ నిర్మాణ శాఖ అధికారులకు చెప్పినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. కొన్నిచోట్ల ఇంటి నిర్మాణం తో పాటు అదనంగా ప్రహరీ గోడ ఇతర నిర్మాణాల పేరుతో నాలుగున్నర లక్షల రూపాయలు కూడా వసూలు చేసినట్లు బాధితులు చెబుతున్నారు. ఇలా అనేకమంది ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మేస్త్రీల వ్యవహార శైలిలో అనేక కష్టాలు పడుతూ ఏడుస్తున్నారు. ఈ విషయంలో అధికారులు ప్రజాప్రతినిధులు సరైన నిర్ణయము తీసుకోకపోవడంతో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు అప్పుల పాలవుతున్నారు. అవస్థలు పడుతూనే ఉన్నారు. కొందరు మేస్త్రీలు లబ్ధిదారులకు సమాధానం చెప్పలేక నిర్మాణాలు పూర్తి చేయకుండా ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారు. అనవసరంగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేపట్టామని పలువురు మహిళలు వాపోతున్నారు. లబ్ధిదారుల అనాలోచిత నిర్ణయాలు, ఇంటి నిర్మాణం చేపట్టే మేస్త్రీల వ్యవహారంతో ఎక్కువమంది ఇందిరమ్మ ఇంటి నిర్మాణం లబ్ధిదారులు మంజూరి అయిన ఐదు లక్షల రూపాయల కంటే అధికంగా వెచ్చించి అప్పుల పాలవుతున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పరిస్థితుల పై పూర్తిస్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

## ఘనంగా కొమురయ్య జయంతి వేడుకలు



**మోటకొండూర్, ఏప్రిల్ 03, ప్రభాతవార్త;**

తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు, బహుజన ఆత్మగౌరవ ప్రతీక దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు మండల కేంద్రంలోని కురుమ సంఘంలో అధ్యక్షులు రేగు చంద్రయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి కురుమ సంఘం నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకు శత్వానికి వ్యతిరేకంగా పోరాడిన కొమురయ్య త్యాగాలను స్మరించుకుంటూ, ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామని అన్నారు. అనంతరం హైదరాబాదులో రవీంద్రభారతిలో జరిగే దొడ్డి కొమురయ్య జయంతి ఉత్సవాలకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అక్రమ ఇసుక రవాణాకు నూరు శాతం అడ్డుకట్ట..

**. . రాజాపేట, ఏప్రిల్ 3 ప్రభాతవా**



రాజపేట మండల తహసిల్దార్ కార్యాలయం పరిధిలో ఉన్న సమస్యలను వేగంగా పరిష్కరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ కార్యాలయం పై, ఉద్యోగులపై ఉన్న అపప్రద తొలగిస్తూ విధుల్లో చేరిన కేవలం మూడు నెలల్లోనే అనేక మార్పులు తీసుకొచ్చిన వల్లపు ప్రదీప్ ప్రజల మన్ననలు పొందాడు. జనవరి ఏడవ తేదీన పూర్తి అదనపు బాధ్యతలతో రాజాపేట తహసిల్దార్ గా వల్లపు ప్రదీప్ చేరిన క్షణం నుండే ప్రక్షాళన దిశగా అడుగులు వేశాడు. మండలంలో పట్టిపీడిస్తున్న, రెవెన్యూ శాఖకు తలనొప్పులుగా మారిన అక్రమ ఇసుక రవాణా పై పూర్తిస్థాయిలో వేగంగా అంచలంచెలుగా కొరడా ఝులిపించారు. ఫోన్ ద్వారా సమాచారం వచ్చిన వెంటనే పోలీసుల సహకారంతో, రెవెన్యూ కార్యాలయంలోని ఉద్యోగుల తో కలిసి అక్రమ ఇసుక రవాణా పై కేసుల నమోదు చేశారు. అర్ధరాత్రి వేళ, వేకువ జామున సమయాల్లో, సెలవు రోజుల్లో వాగుల నుండి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న విషయాన్ని తెలుసుకొని వెంటనే ట్రాక్టర్లను పట్టుకొని పైరవీలను పక్కన పెట్టి కేసులు పెట్టి జరిమానాలను తహసిల్దార్ విధించారు. రిజిస్ట్రేషన్ సమయంలో ఎలాంటి జాప్యం లేకుండా సాయంత్రం ఐదు గంటల వరకు పూర్తిస్థాయిలో రిజిస్ట్రేషన్లు వేగంగా చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు చేయకుండా పూర్తిగా నిరోధించారు. సర్టిఫికెట్ల కోసం వివిధ పనుల కోసం తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన ప్రతి ఒక్కరికి వెంటనే స్పందించి వారి సమస్యలు తహసిల్దార్ వల్లపు ప్రదీప్ పరిష్కారం చేశారు. కార్యాలయంలోని పూర్తిస్థాయి ఉద్యోగులు కూడా తమ విధులను నిర్వహిస్తూ తహసిల్దార్ వెంట ఉండి విధులు సక్రమంగా నిర్వహించారు. దీంతో మూడు నెలల్లోనే రాజపేట తహసిల్దార్ కార్యాలయం పై గతంలో ఉన్న విమర్శలు ఆరోపణలు అనుమానాలకు తెరపడింది. రాజపేట తహసిల్దార్ వల్లపు ప్రదీప్ బృందంపై మండలంలో సదాభిప్రాయం రావడంతో పాటు తహసిల్దార్ కార్యాలయం పై నమ్మకం ఏర్పడింది. అధికార అఖిలపక్ష పార్టీల నాయకుల సైతం వల్లపు ప్రదీప్ కు సహకరించి ప్రశంసించడం విశేషం.

## అమ్మవారికి ఘనంగా ఉంజల్ సేవ

**యాదగిరిగుట్ట ఏప్రిల్ 03, (ప్రభాత వార్త ):**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం లో శుక్రవారం సందర్బంగా అమ్మవారికి ఉంజల్ సేవ నిర్వహించారు. ఈ సందర్బం గా స్వామి అమ్మవార్లకు పంచామృతాలతో అభిషేకించి పట్టు వస్త్రాలను ధరింపజేసి వివిధ రకాల పుష్పమాలికల తో శోభాయమానంగా అలంకరించి అమ్మవారిని ప్రత్యేక పీఠంపై అధిష్టింప జేశారు అనంతరం స్వామి అమ్మవార్లకు నారసింహ, లక్ష్మి అష్టోత్తరాలను నిర్వహించా రు అనంతరం అమ్మవారిని ప్రత్యేకమైన అద్దాల మండ పంలో ఊంజల్ సేవలో అమ్మవారిని అధిష్టింప చేసి శ్రీ సూక్త పారాయణం చేశారు. సాయంత్రం వేళ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఊరేగించారు. అమ్మవారికి మహిళలు మంగళహారతుల తో స్వాగతం పలికారు. అమ్మవారిని ప్రధాన ఆలయం నందు అద్దాల మండపంలో అధిష్టింపజేసి ఊంజల్ సేవోత్స వం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కాండూర్ వెంకటచార్యులు, సురేంద్రఆ చార్యులు, శ్రీధరచార్యులు, మాధవాచార్యులు, అధికారులు సురేందర్ రెడ్డి, చంద్రమోళి, పాల్గొన్నారు.




## నర్మద స్టాల్ ను సందర్శించిన సీఎం



**సంస్తాన్ నారాయణపురం, ఏప్రిల్ 3 ప్రభాతవా**

రాష్ట్ర ప్రభుత్వం, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ (సీఐటీఐ)తో కలిసి 13వ ఏషియా టెక్స్‌టైల్ సదస్సు(అటెక్స్ కాన్ 2026) ను హైటెక్ సిటీలోని నోవాటల్ లో శుక్రవారం నిర్వహించింది. ఈ సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అటెక్స్ కాన్2026 నివేదిక ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఎంతో పాటు మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర టెక్స్ టైల్స్ విభాగ అధికారులు, జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులు ఈ సదస్సు సందర్భంగా ఏర్పాటు చేసిన టెక్స్ టైల్ ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. పోచంపల్లి సిల్క్ ఇక్కత్ వస్త్రాల విభాగంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ఆహ్వానం మేరకు పుట్టపాక నుంచీ జాతీయ అవార్డు గ్రహీత గజం నర్మద నరేందర్ స్టాల్ ను ఏర్పాటు చేసారు. ఈ స్టాల్ లో చేనేత సిల్క్ వస్త్రాలను ఏర్పాటు చేసారు. ఈ స్టాల్ ను సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, అధికారులు స్వయంగా సందర్శించారు. పుట్టపాక చేనేత వస్త్రాల గురించి సీఎం ప్రత్యేకంగా అడిగి తెలుసుకుని అభినందించారు. రానున్న కాలంలో ప్రభుత్వం ప్రోత్సాహంతో మంచి నాణ్యమైన వస్త్రాలు ఉత్పత్తి చేయాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సూచించినట్లు పుట్టపాక గజం నరేందర్ వెల్లడించారు. ఈ సదస్సులో పాల్గొని పుట్టపాక చేనేత వస్త్రాల ప్రదర్శన చాలా సంతోషం కలిగించిందని ఆయన తెలిపారు.

## ఘనం గా గుడ్ ఫ్రైడే వేడుకలు..

**ఆలేరు ఏప్రిల్ 3, ప్రభాతవార్త :**



ఆలేరు మండలం గుండ్ల గూడెం గ్రామంలోని సి ఐ సి వెస్లీ చర్చ్‌లో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు క్రీస్తు సిలువ వేషధారణతో భక్తులను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ప్రార్థనలు, భక్తి గీతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ మాట్లాడుతూ, యేసు క్రీస్తు మనుషుల పాప విమోచన కోసం సిలువపై తన ప్రాణాలను అర్పించారని, ఆయన చూపిన ప్రేమ, త్యాగ మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని తెలిపారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎస్. నర్సింహా రాజు, సంపత్ కుమార్, తలపల్లి మహేష్, ఎం ఎస్ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక పారాయణం...

**రాజాపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త**



పౌర్ణమి సందర్భంగా రాజపేట మండల కేంద్రంలోని బోగలత నివాస గృహంలో గురువారం రాత్రి సామూహిక పారాయణ కార్యక్రమం నిర్వహించారు. జై శ్రీమన్నారాయణ భక్త బృందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. లలిత సహస్ర పారాయణం, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సహస్ర పారాయణం, హనుమాన్ చాలీసా, గోవింద నామాలు సామూహికంగా నిర్వహించారు. అనంతరం మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. జై శ్రీమన్నారాయణ భక్త బృందం తో పాటు పలువురు మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి పౌర్ణమి రోజున సాయంత్రం కోరిన భక్తురాలి ఇంట్లో పారాయణం కొనసాగిస్తున్నారు.

## బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించాలి

:ప్రధానోపాధ్యాయులు పల్లె మోహన్ రెడ్డి



**రామన్నపేట, ఏప్రిల్ 3 ప్రభాత వార్త** బడి ఈడు పిల్లలను తల్లిదండ్రులు ఆలోచించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రధానోపాధ్యాయులు పల్లె మోహన్ రెడ్డి కోరారు. మండలంలోని వెల్లంకిలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల బృందంతో శుక్రవారం బడిబాట కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలల ఔన్నత్యాన్ని నాణ్యమైన విలువలను తల్లిదండ్రులకు వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇడెం రాధా శ్రీనివాస్ తో కలిసి ఉపాధ్యాయులు బడిబాటకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తులో దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే పాఠశాలల బలోపేతానికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇట్టే సోమిరెడ్డి, ఉయ్యాల బిక్షమయ్య, దూదిగామ సువర్ణ, మంధుగుల వెంకటయ్య, కొనన మాధవి, నకిరేకంటి అశ్విని, కరపత్ర దాతలు భతుల శ్రీనివాస్, ఏ. ఏ .పి. ఎస్ చైర్ పర్సన్ పులగం సులోచన తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు.

ఆత్మకూర్ ఎం ఏప్రిల్ 3 ప్రభాత వార్త.



దేశభక్తికి, ధైర్యానికి , నిదర్శనం గా ఆయన చత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం నాడు శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన మండల ప్రధాన కార్యదర్శి పో టి. అనిల్ కుమార్ గౌడ్, మాజీ అధ్యక్షుడు కోరే మల్లేష్, ఉపాధ్యక్షులు మెలుగూరి రాజు ,మల్ల క్రాంతి ,రంగ శ్రీను ,ఋషిగంపల శివ నారాయణ ,రాగటి సత్యనారాయణ మాలుగూరి కరుణాకర్, తవిటి వెంకన్న, సూరారం రాము పంజాల కాశీనాథ్, రమేష్ , యాస గోవర్ధన్ రెడ్డి ,బండ శివాజీ, కోరే రాజు ,మహేష్ లోడి మధు, లోడి మణికంఠ ,కోరె ప్రశాంత్ మజ్జిగ శివ పంజాల శివ సాయి, సూరారం భాను, దొంతి శివ తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య 99వ జయంతి ప్రభుత్వ పరంగా ఘనంగా వేడుకలు.

ఆత్మకూరు ఎం ఏప్రిల్ 3 ప్రభాత వార్త.



తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య 99వ జయంతి వేడుకలను హైదరాబాదులోని రవీంద్రభారతిలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సంద ర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి దొడ్డి కొమురయ్య చేసిన త్యాగాలను స్మరించుకుంటూ ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరుతూ ఘన నివాళులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఉప్పల్ పాడు గ్రామ సర్పంచ్ చిన్న బీరప్ప. ఆత్మకూర్ ఎం ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్ ,మజ్జిగ రాంబాబు, కామెడీ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్యను ఆదర్శంగా తీసుకోవాలి

బీబీనగర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్యను ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగళి రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కొమరయ్య జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చుకునేందుకు ప్రాణాలను పణంగా పెట్టిన యోధుడు దొడ్డి కొమరయ్య అని కొనియాడారు. దొడ్డి కొమరయ్య త్యాగాన్ని ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తామని అన్నారు. ఆయన త్యాగం చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల కోఆప్షన్ సభ్యులు ఎండీ .అక్బరు, బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తి రెడ్డి,మాజీ ఎంపిటీసీ గోలి



నరేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ గోలి నరసింహ రెడ్డి, వార్డు సభ్యులు సోమశివ కుమార్, సోమ గోపాల్,సోమ ముత్యాలు,గొర్ల మేకల పెంపకందారుల సంఘం అధ్యక్షులు సోమ రమేష్,బండారి బాలయ్య, లైన్ మెయిన్ బాలనరసింహ,దవ్వడి శ్రీశైలం,దవాడి శంకర్,మంగ శ్రీశైలం,సోమ బలరాజు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత

బీబీనగర్, ఏప్రిల్ 3 ప్రభాత వార్త:



తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆశ యాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పలువురు నాయకులు, దొడ్డి కొమురయ్య విగ్రహ కమిటీ సభ్యులు అన్నారు.శుక్రవారం దొడ్డి కొము రయ్య జయంతి సందర్భంగా దొడ్డి కొమురయ్య విగ్రహ కమిటీ అధ్యక్షుడు సోము రమేష్ కురుమ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం పాలనలో రైతులు అనుభవించిన అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధుడు దొడ్డి కొమురయ్య అని పేర్కొన్నారు. రైతాంగ హక్కుల కోసం ఆయన చేసిన త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. 1946 జూలై 4న కడవెండి గ్రామంలో జరిగిన రైతాంగ పోరాటంలో పాల్గొంటూ అమరుడైన దొడ్డి కొమురయ్య త్యాగం తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది పలికిందని తెలిపారు. ఆయన చూపిన ధైర్యం, త్యాగం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యువత దొడ్డి కొమురయ్య ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా ఏర్పడిన శ్రీ బీరప్ప దేవాలయ కమిటీ అధ్యక్షుడు బండారి బాలయ్యను సంఘం సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో యర్కల సుధాకర్ గౌడ్, బొక్క జైపాల్ రెడ్డి, రాచమల్ల శ్రీనివాసులు, చింతల సుదర్శన్ రెడ్డి, సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ గోలి నర్సింహారెడ్డి, మంచాల రవికుమార్ విగ్రహ కమిటీ సభ్యులు జాన సత్యనారాయణ, సోమ ముత్యాలు, కురుమ సంఘం అధ్యక్షుడు బండారి బాలయ్య, సభ్యులు మంగ లింగేష్, బండ శంకర్, సోము సురేష్, దావడి రాజు పాల్గొన్నారు.

# పురపాలకాల్లో అభివృద్ధి పనులకు వేగం పెంచాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎ. భాస్కర్ రావు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** జిల్లాలోని అన్ని పురపాలక సంఘాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, పెండింగ్లో ఉన్న పనులను నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎ. భాస్కర్ రావు,స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్లతో ఆయన విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యూఐడీఎఫ్, టీయూఎఫ్ఐడీసీ, అమృత్ పథకం, సాస్కి, స్వచ్ఛ భారత్ మిషన్, స్టాంప్ డ్యూటీ తదితర పథకాల కింద చేపడుతున్న పనుల పురోగతిని సమీక్షించారు. ప్రస్తుతం కొనసాగుతున్న పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ, పెండింగ్లో ఉన్న పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కాంట్రాక్టర్లతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి, పనులను వేగవంతం చేయడానికి అవసరమైన సూచనలు ఇవ్వాలని, వారికి కేటాయించిన పనులను గడువులోగా నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పూర్తి చేయాలని కమిషనర్లను ఆదేశించారు. పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వేసవి కాలం దృష్ట్యా ఏ పురపాలక సంఘంలో కూడా తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు తగిన మోతాదులో నీటి సరఫరా జరిగేలా ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేయాలని సూచించారు. పట్టణాలలో



పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రతిరోజూ చెత్తను సకాలంలో తొలగించి ఎక్కడా చెత్త కుప్పలు పేరుకుపోకుండా చూడాలని ఆదేశించారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పరిశుభ్రత పనులు క్రమం తప్పకుండా కొనసాగించాలని పేర్కొన్నారు. ఆస్తిపన్ను వసూళ్లపై కూడా ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ, 5 శాతం రిబేట్ గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి, పన్నుల వసూళ్ల నూటికి నూరు శాతం సాధించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్లకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని పురపాలక సంఘాల కమిషనర్లు, పబ్లిక్ హెల్త్ విభాగానికి చెందిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభియాన్ శిక్షణ సమావేశాలు విజయవంతం చేయండి

మోత్కూర్ ఏప్రిల్ 3 ప్రభాతవార్త

మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని లో జరిగే బిజెపి ప్రశిక్షణ సమావేశాలను విజయవంతం చేయాలని బిజెపి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు జిల్లా ప్రశిక్షణ కన్వీనర వంగవీటి శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి బిజెపి కార్యకర్తలకు పార్టీ సైద్ధానిక సిద్ధాంతాలు, క్రమశిక్షణ బూతు స్థాయి నిర్మాణం, పార్టీ బలోపేతం కావడానికి అను సరించవలసిన వ్యూ ఆత్మక ప్రణాళికలు నాయకత్వ లక్షణాలు పెంపొందించు కోవడానికి అనుసరించవలసిన పద్ధతులు తదితర విషయాలపై ఈ ప్రశిక్షణ కార్యక్రమాలు జరుగుతాయి తెలిపారు. ఈ సమావేశాలకు మోత్కూర్ టౌన్ ,మోత్కూరు రూరల్ అడ్డగూడూర్ మండల కార్యకర్తలు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులురాలు చాడ మంజుల జిల్లా నాయకులు కొణ తం నాగార్జున రెడ్డి ,గౌర్ శ్రీనివాస్ కూరాకుల వెంకన్న పోచం సోమయ్య పట్టణ నాయకులు చేకూరి మల్లేశం కందుకూరి ప్రకాష్ ముత్తినేని తిరుమలేష్ యేష బోయిన రమణ బద్ద మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ వారికి భరోసా కల్పించాలి

**సూర్యాపేట జిల్లా ఎస్పి కె నరసింహ.**

*సూర్యాపేట, ఏప్రిల్ 03 , ప్రభాతవార్త :*

ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ వారికి భరోసా కల్పించాలని జిల్లా ఎస్పి కె నరసింహ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలు పోలీస్ స్టేషన్లో నిర్వహిస్తున్న రికార్డ్స్ ఫిర్యాదుల నిర్వహణను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నందు నిర్వహిస్తున్న కమాండెంట్ కంట్రోల్స్ సెంటర్ ను పరిశీలించారు.అనంతరం పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో మాట్లాడి ఫిర్యాదులపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రాణాలిక కార్యక్రమంలో భాగంగా కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయాలని, రికార్డు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ వారికి భరోసా కల్పించాలని సూచించారు. ప్రజా సమస్యలపై సమాచారం అందిన వెంటనే వేగంగా స్పందిస్తూ బాధితుల వద్ద నుండి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. సామాజిక కార్యక్రమాల ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని సైబర్ మోసాలు రోడ్డు ప్రమాదాలు మహిళల భద్రతపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. సిబ్బంది అందరూ జట్టుగా పనిచేసే మంచి ఫలితాలు సాధించాలని కోరారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడానికి ఆపరేషన్ రోప్ సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతలో భాగంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను అవగాహన కల్పించాలి అన్నారు. సిబ్బంది అందరూ ఒక జట్టుగా పని చేసి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య,ఎస్ఐ లు ఏడుకొండలు,మహేందర్ నాథ్, శివతేజ,ఐలయ్య సిబ్బంది ఉన్నారు.



## పూర్తి అయ్యేదెన్నడో..?

**కోట్లల్లో పేరుకపోతున్న బకాయిలు**

**ముందుకు రాని గుత్తేదారులు**

**ఏళ్లు గడుస్తున్న ముందుకు సాగనినిర్మాణాలు**

**అర్థాంతరంగా ఆగిపోయిన సబ్ సెంటర్ల నిర్మాణాలు**

**బకాయి బిల్లుల విడుదలపై దృష్టి పెట్టని ప్రభుత్వం**

**55 సబ్ సెంటర్లకు రూ.11 కోట్ల నిధులు..**

**కానీ పనులు నత్తనడకనే**

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:*

జిల్లాలో గ్రామీణ ఆరోగ్య సేవలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రారంభించిన సబ్ సెంటర్ భవనాల నిర్మాణాలు అమలు దశలోనే నిలిచిపోవడం ఆందోళన కలిగిస్తోంది. మొత్తం 55 సబ్ సెంటర్లకు ఒక్కొక్కటి రూ.20 లక్షల చొప్పున దాదాపు రూ.11 కోట్ల నిధులు మంజూరు చేసినప్పటికీ, పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదు.జిల్లాలో అనేక మండలాల పరిధిలో ఈ సబ్ సెంటర్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు ఘనంగా నిర్వహించినప్పటికీ, ఆ తర్వాత పనుల పురోగతి కనిపించకపోవడం గమనార్హం. కొంతమంది గ్రామాల్లో భూమి తవ్వకాల దశలోనే పనులు నిలిచిపోగా, మరికొన్ని చోట్ల పునాది వేసిన తర్వాతే పనులు ఆగిపోయాయి. కొద్ది ప్రాంతాల్లో మాత్రమే కొంతవరకు గోడల నిర్మాణం జరిగి మధ్యలోనే నిలిచిపోయింది.

**బిల్లుల బకాయిలే ప్రధాన అడ్డంకి..**

యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో మైలారం ,రామలింగంపల్లి ,చోల్లేరు, చిన్న రావులపల్లి ,మగ్దంపల్లి ,అనాజిపురం, బస్వాపురం, చందుపట్ల ,రాయగిరి, జమీలాపేట, జిబ్లాక్ పల్లి ,వంకమామిడి, వెల్వర్తి ,అంబాల ,సీతారాంపురం ,కొలనుపాక ,గొలన్ కొండ తదితర గ్రామాలకు మంజూరైన సబ్ సెంటర్ నిర్మాణ పనులు చేపట్టినప్పటికీ చేసిన పనులకు ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాకపోవడంతో అర్ధాంతరంగానే గుత్తేదారులు నిర్మాణం పనులను వదిలేశారు.ఈ నిర్మాణాల నిలిచిపోవడానికి ప్రధాన కారణంగా గుత్తేదారులకు చెల్లించాల్సిన బిల్లులు భారీగా పెండింగ్‌లో ఉండటమేనని తెలుస్తోంది. జిల్లావ్యాప్తంగా కోట్ల రూపాయల బిల్లులు విడుదల కాకపోవడంతో కాంట్రాక్టర్లు పనులను నిలిపివేశారు. ఇప్పటికే పూర్తి చేసిన పనులకు కూడా చెల్లింపులు ఆలస్యమవుతుండటంతో, వారు మరింత పెట్టుబడి పెట్టేందుకు ముందుకు రావడం లేదు. ఇప్పటివరకు కేవలం రెండు కోట్ల 83 లక్షల 96వేల 725 రూపాయల బిల్లులు మాత్రమే పనులు ప్రారంభించిన కొన్ని సబ్ సెంటర్లో మాత్రమే చెల్లింపులు జరిగాయి. మిగిలిన సబ్ సెంటర్ల నిర్మాణాలకు బిల్లుల చెల్లింపులు నిలిచిపోవడంతో గత మూడేళ్లుగా నిర్మాణాలు ముందుకు సాగడం లేదు.

**పర్యవేక్షణ లోపం , సమన్వయం లేకపోవడం..**

సంబంధిత శాఖల మధ్య సమన్వయం లేకపోవడం కూడా పనుల ఆలస్యానికి కారణంగా నిలుస్తోంది. ఆరోగ్య శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖలు, ఇంజనీరింగ్ విభాగాల మధ్య సమన్వయం లోపించడంతో పనుల పురోగతిపై సమీక్షలు సక్రమంగా జరగడం లేదు. కాంట్రాక్టర్లకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకాలు, సమయానుకూల సూచనలు అందకపోవడం వల్ల కూడా పనులు నిలిచిపోతున్నాయి.గ్రామీణ ప్రజలకు ఇబ్బందులు...సబ్ సెంటర్లు పూర్తి కాకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వైద్య సేవలు అందడంలో తీవ్రమైన లోటు కనిపిస్తోంది. గర్భిణీ స్త్రీలు, చిన్నారులు, వృద్ధులు సమీపంలో ఆరోగ్య కేంద్రం లేక దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. అత్యవసర పరిస్థితుల్లో సమయానికి వైద్య సేవలు అందక ఇబ్బందులు పడుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి.

**వృథా అవుతున్న ప్రభుత్వ నిధులు...**

నిర్మాణ పనులు మధ్యలోనే ఆగిపోవడంతో ఇప్పటికే వినియోగించిన నిర్మాణ సామగ్రి పాడవుతోంది. వర్షాలు, కాల ప్రభావంతో నిర్మాణాలు దెబ్బతింటుండటంతో ప్రభుత్వ నిధులు వృథా అవుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతకాలం తర్వాత ఈ పనులను మళ్లీ ప్రారంభించాలంటే అదనపు వ్యయం భారం పడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.ప్రజాప్రతినిధుల ఆగ్రహం , చర్యలు కోరుతున్న ప్రజలు..ఈ సమస్యపై పలుమార్లు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు అధికారులను కలిసినా, బిల్లుల విడుదలపై స్పష్టత రాకపోవడంతో పరిస్థితి యథాతథంగానే ఉంది. పనులు ఎప్పుడు పూర్తవుతాయో తెలియని పరిస్థితి నెలకొంది.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులను విడుదల చేయడంతో పాటు, నిర్మాణాల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించి పనులను వేగవంతం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే కోట్ల రూపాయల ప్రజాధనం వృథా కావడమే కాకుండా, గ్రామీణ ఆరోగ్య వ్యవస్థ పూర్తిగా దెబ్బతింటుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.



## పాడి రంగంలో భారీ మార్పులకు శ్రీకారం..

**సీఎం నివాసంలో కీలక చర్చలు!**

**రైతులకు బంగారు భవిష్యత్తు..**

**పాలు ఉత్పత్తి పెంపుపై దూకుడు నిర్ణయాలు!**

**గ్రామీణ ఉపాధికి కొత్త దారులు..**

**డెయిరీ రంగంలో పెట్టుబడుల వర్షం!**

*యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :*

హైదరాబాద్ జూబ్లీ హిల్స్ లోని నివాసంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని నేషనల్ డెయిరీ అభివృద్ధి మండలి అధ్యక్షుడు డాక్టర్ మీనేష్ షా, మదర్ డెయిరీ ఢిల్లీ అధ్యక్షుడు జయతీర్థ చారిలతో కలిసి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ భేటీ రాష్ట్ర పాడి పరిశ్రమ భవిష్యత్తును మలుపుతిప్పేలా నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి.రాష్ట్రంలో పాలు ఉత్పత్తి పెంపు, రైతులకు ప్రత్యక్ష లాభాలు అందించే విధానాలు, పాడి పరిశ్రమకు అవసరమైన మౌలిక వసతుల విస్తరణ వంటి కీలక అంశాలపై సమగ్ర చర్చ జరిగింది. పాల సేకరణ కేంద్రాలు, శీతలీకరణ కేంద్రాలు, ప్రాసెసింగ్ కేంద్రాలను విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. దీనివల్ల రైతులకు న్యాయమైన ధర లభించడంతో పాటు మధ్యవర్తుల ప్రభావం తగ్గే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.సహకార సంఘాలను బలోపేతం చేసి



రైతులను నేరుగా వ్యవస్థలో భాగస్వామ్యం చేయాలని ముఖ్యమంత్రి సూచించినట్లు సమాచారం. చిన్న రైతులు, మహిళా సంఘాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని సమావేశంలో ప్రస్తావించారు. పాడి రంగాన్ని గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ప్రధాన బలంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు.డెయిరీ రంగంలో భారీ పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు పెంచాలని నిర్ణయించారు. పాడి పరిశ్రమను విస్తరించడం ద్వారా జిల్లాల వారీగా అభివృద్ధి వేగవంతం అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.ఈ సమావేశంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర డెయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య అధ్యక్షుడు గుత్తా అమిత్ రెడ్డి, ముఖ్య కార్యదర్శి ఇలంబర్తి, మదర్ డెయిరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.జిల్లా స్థాయిలో ఈ నిర్ణయాల ప్రభావం త్వరలోనే కనిపించే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. రైతులకు స్థిరమైన ఆదాయం, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి విస్తరణ, ఈ రెండింటికీ ఈ భేటీ మార్గదర్శకంగా నిలిచే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.



## అడవిని తలపిస్తున్న స్మశాన వాటిక..!

**వైకుంఠ ధామం కాదు.. భూలోక నరకం..!**

**స్మశాన వాటికలో మౌలిక వసతులు కల్పించాలని వేడుకోలు..**

*నల్గొండ టౌన్ ఏప్రిల్ 03, ప్రభాత వార్త:*

నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ 19 వ డివిజన్ లోని వైకుంఠ ధామం (స్మశాన వాటిక) దుస్థితి దయనీయంగా మారింది. కంపచెట్లతో విస్తరించి, స్మశానవాటిక మొత్తం అడవిని తలపించేలా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.స్మశానవాటికలో పందులు, పాములు సంచరిస్తుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. స్మశాన వాటిక సమీపంలో రైల్వే స్టేషన్ ఉండటంతో కొంతమంది అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ మద్యం, గంజాయి సేవిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.మరణించిన వారి అంత్యక్రియల కోసం వచ్చే కుటుంబ సభ్యులు తీవ్ర అసౌకర్యాలు ఎదుర్కొంటున్నారు. టాయిలెట్స్, బాత్రూమ్స్ పూర్తిగా కంపచెట్లతో కప్పబడి ఉండటంతో వాటిని వినియోగించలేని పరిస్థితి నెలకొంది.ఈ సమస్యల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే స్పందించి స్మశానవాటికను శుభ్రపరచాలని, భద్రతా చర్యలు చేపట్టాలని, అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని స్థానికులు డిమాండ్





